నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల

సోమవారం 21 ఏప్రిల్ 2025 పేజీలు 8

# చరిత్ర సృష్టించాలంటే చంద్రబాబుకే సాధ్యం

## చంద్రబాబు జన్మదిన వేడుకల్లో మంత్రి స్వామి, దామచర్ల సత్య





టంగుటూరు, మేజర్‌న్యూస్: దేశంలో చరిత్ర సృష్టించాలంటే ముఖ్యమంత్రి ఒక్క చంద్రబాబుకే సాధ్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన సందర్భంగా తూర్పునాయుడుపాలెం, టంగుటూరు గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తను పరిపాలించిన సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి మార్గంలో నడిపించి రాష్ట్రాలకు మంచి పేరు తీసుకొచ్చారని తెలిపారు. తొలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి సంక్షేమాన్ని పరుగులు పెట్టించారని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి యువతకు మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరిచి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు ఉన్న నాయకుడని అందుకనే చంద్రబాబు ఎన్నో రకాలుగా ఆలోచించి ప్రజలకు అన్ని రకాలుగా ఉపయోగపడే రీతిగా పథకాలను ప్రవేశపెట్టి ప్రభుత్వాన్ని ప్రజల వద్దకు తీసుకువచ్చారని తెలిపారు. తొలుత దామచర్ల సత్య వల్లూరమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్, బెల్లం జయంతి బాబు, నాయకులు బ్రహ్మానందం, పలువురు









# ఘనంగా అధినేత చంద్రబాబు బర్త్‌డే సంబరాలు

## తెదేపా కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎంపి మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి హాజరైయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య ఎంపి మాగుంటతో కలిసి దామచర్ల బర్త్‌డే కేక్‌ను కట్ చేసి చంద్రబాబు నాయుడుకి పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ అపర చాణిక్యుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేకంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద యెత్తున పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఈస్టర్ పర్వదినం

## ఒంగోలు ఎన్ఎస్పీ కొండపై ఈస్టర్ ప్రత్యేక ప్రార్ధనలు

## ఏసుక్రీస్తు పునరుత్థానపై పాస్టర్ ఆగస్టీన్ సందేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్ఎస్పి అతిథి గృహం వద్ద ప్రార్థనా కొండపై జరిగిన ఈస్టర్ ప్రార్ధన వేడుకలలో పాల్గొన్న క్రైస్తవ సోదరులు ప్రసంగిస్తున్న పాస్టర్ డీజే ఆగస్టీన్ ఈస్టర్ పర్వదినాన్ని జిల్లావ్యాప్తంగా క్రైస్తువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలోని ఎన్ఎస్పీ కొండపై ఆదివారం ఉదయం నుండే ఈస్టర్ ప్రత్యేక ప్రార్ధనలు ప్రారంభమైయ్యాయి. అత్యధిక సంఖ్యలో క్రైస్తవులు ఈ ప్రార్ధనలు హాజరై భక్తి విశ్వాసాలతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. పాస్టర్ డీజే ఆగస్టీన్ ఏసుక్రీస్తు పునరుద్ధాన అంతరార్థం గురించి బైబిల్‌లోని వాక్యాలను ఉదాహరించి మంచి సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంఘ కాపరి ఆశేర్పాల్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నగరంలోని అన్ని చర్చిలలో ఈస్టర్ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు. ఆర్‌సిఎం చర్చ్ ఫాదర్ డీఎస్ పాల్, సంఘ సభ్యులు పాల్గొని క్రీస్తు స్తుతి గీతాలు ఆలపిస్తూ యేసుక్రీస్తు పునరుత్థాన్ని ఘనంగా కొనియాడారు.



# ఎమ్మెల్యే టికెట్ అంటూ రూ.10 లక్షలు స్వాహా

## నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగలక్ష్మి ఘరానా మోసం

## షర్మిలమ్మకు చెప్పినా పట్టించుకోలేదు.. తాలూకాలో కేసు నమోదు

## మీడియాతో బాధితుడు దొడ్డవరం సర్పంచ్ పూనూరి సుబ్బారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గత సార్వత్రిక ఎన్నికల్లో సంతనూతలపాడు అసెంబ్లీ టిక్కెట్‌ను ఇప్పిస్తానంటూ కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నగర అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మీ తన వద్ద రూ.10 లక్షలు డబ్బులు తీసుకొని మోసం చేసిందని దొడ్డవరం సర్పంచ్ పూనూరి సుబ్బారావు ఆరోపించారు. ఎన్ని సార్లు డబ్బులు అడిగినప్పటికీ అదుగో ఇదుగో అంటూ కాలం వెల్లదీస్తూ చివరికి నాపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఈ క్రమంలో తాలూకా పోలీసు స్టేషన్‌లో కేసు పెట్టినట్లు ఆదివారం ఒంగోలులోని ఎంసిఐ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాధితుడు తెలిపారు. ఒంగోలు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షురాలు తురపల్లి నాగలక్ష్మీ గత 2024 సార్వత్రిక ఎన్నికల్లో సంతనూతలపాడు నియోజకవర్గ అసెంబ్లీ టిక్కెట్ ఇప్పిస్తానంటూ నన్ను



నమ్మించింది. పార్టీలో పెద్ద వాళ్ళుతో నాకు అపారమైన పరిచయాలు ఉన్నాయి, డబ్బులు ఇస్తే నీకు ఎమ్మెల్యే టిక్కెట్ గ్యారెంటీ అంటూ అనేక దఫాలుగా నగదు, ఫోన్ పే రూపాల్లో రూ 10 లక్షలు నగదు తీసుకున్నట్లు తెలిపారు. తీరా టిక్కెట్ల ప్రకటన లిస్ట్‌లో నా పేరు లేకపోవడంతో అడిగితే అప్పుడు కూడా ఎదొక మాయ మాటలు చెప్పి కాలం వెల్లదీశారు. టిక్కెట్ కోసం నీ డబ్బులు పార్టీ పెద్దలకు ఇచ్చాను, వారిని అడిగి విప్పిస్తానంటూ కొన్ని రోజులు ఆగు అని చెప్పారు. కాని రోజులు గడిచే కొద్ది డబ్బులు ఇవ్వకపోగా నాపై బెదిరింపులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను కలిసి చెప్పినప్పటికీ తనకు న్యాయం జరగలేదు. అందు చేత ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నా డబ్బులు నాకు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. పార్టీకి తీరని ద్రోహం చేస్తున్న నాగలక్ష్మీపై అధిష్టానం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.





## అభివృద్ధి సృష్టికర్త సీఎం చంద్రబాబు: ఎమ్మెల్యేలు ముత్తుముల, బిఎన్

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ప్రార్థన మందిరంలో ప్రసాదం పంపిణీ చేసిన విన్నకోట



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం మూలపాలెం గ్రామంలో ఈస్టర్ పర్వదినం ను పురస్కరించుకొని ఆదివారం బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మూలపాలెం గ్రామపెద్దలు, జనసేన పార్టీ శ్రేణులు గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు పసుపులేటి మహేష్,బడుగు బాబు, విష్ణుమొలకల చంద్రమోహన్, సంగీత ఏసోబు, అంకిరెడ్డి అనూష్, దాసరి వినోద్, మడసాని బాలాజీ, కంచర్లపల్లి నరేంద్ర, దండుప్రోలు కిషోర్, దండుప్రోలు బాలకోటి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన నామన



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల అధిష్టాన దేవత శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారి అన్నదాన మహెూత్సవంలో భాగంగా మూడవరోజు ఉదయం అమ్మవారికి 108 కళశా లతో అమ్మ వారి అభిషేక కార్యక్రమం జరిగినది. 11 గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనసేన కార్యదర్శి నామన వెంకట శ్రీమన్నారాయణ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో బాపట్ల పుర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గ్రామదేవతను వేడుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు అన్నం సతీష్, రైతు రాము, బీమా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఎఫ్ఏ ఆధ్వర్యంలో ప్రయాణీకులకు మరుగుదొడ్లు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మెయిన్ బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం మరుగుదొడ్లను ఏర్పాటు చేయటం జరిగిందని భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్(బి యఫ్ ఏ)అధ్యక్షులు బివి గోపీనాథ్ అన్నారు.మండల కేంద్రమైన భట్టిప్రోలు మెయిన్ బస్టాండ్ సెంటర్లో పిడబ్ల్యుడి కాలువ కట్ట ప్రక్కన రూ 6 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రెండు మరుగుదొడ్లను ఆదివారం ప్రారంభించారు.మహిళల మరుగుదొడ్లవిభాగాన్ని గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి చెన్నయ్య,పురుషుల మరుగుదొడ్ల విభాగన్ని బి ఎఫ్ ఏ అధ్యక్షులు గోపీనాథ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఎఫ్ ఏ సెక్రటరీ కొన్నిపాటి సత్యన్నారాయణ,బోలిశెట్టి జయబాబు,బొలిశెట్టి శ్రీనివాసరావు,యం పి వెంకటరావు,దొంతు ఆదినారాయణ,బూర్లే కిరణ్ కుమార్,పసుపులేటి శివరామప్రసాద్,వంగర చలమయ్య సిద్ధాంతి,వంగర బాబూజీ,పంచాయితీ పాలకవర్గ సభ్యులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ ప్రార్థనలు




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సిబిజెడ్ చర్చిలో ఆదివారం ఈస్టర్ పం డుగ ప్రార్థనలు నిర్వహించారు. ఉదయం సన్ రైస్ సర్వీస్, వాక్య సందేశ కు లు రేవ ఎఇ. జాయ్ కుమార్, (డైరెక్టర్ సిఎల్ఎఫ్ కాకినాడ) ప్రసంగిస్తూ క్రీస్తు మరణము ను జయించి సత్యం రూపంలో మన చెంతనే ఉన్నాడు. హిం స ద్వేషాలు మరణాన్ని మాత్రమే ఇస్తాయి, ప్రేమ క్షమాపణలు జీవితానికి నూతనత్వాన్ని ఇస్తాయి. ఇది నిరూపించటానికి సమాధి నుండి క్రీస్తు ప్రభువు సజీవుడై లేచాడు అని చెప్పారు. కార్యక్రమంలో రేవ పవిత్ర కుమార్, రేవ రాహుల్ దేవ్, జె.సాధు హెర్బట్, జె.క్రిస్టఫర్, ప్రేమ్చంద్, ఎలేషియా తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత తనిఖీలు చేసిన పోలీసులు

బాపట్ల, మేజర్‌న్యూస్: చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి శనివారం రాత్రి 9 గంటల నుండి 10 గంటల వరకు జిల్లాలోని లాడ్జిలు, రిసార్ట్స్, హెూటళ్లు, రెస్టారెంట్లు, దాబా లను ఆకస్మికంగా తనిఖీలు చేసి విస్తృతంగా సోదాలు నిర్వహించారు. రికార్డులను పరిశీలించి గదులను తనిఖీ చేశారు. బస చేయడానికి వచ్చే వారి యొక్క గుర్తింపు కార్డులు తనిఖీ చేసుకొని వారి వివరాలను రికార్డులో సక్రమంగా నమోదు చేసుకోవాలని పోలీసు అధికారులను నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాలకు, బెట్టింగ్ లకు, ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారిని గుర్తించి, అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసే ఉద్దేశంతో శనివారం రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు జిల్లాలోని లాడ్జిలు, హెూటల్లు, రిసార్ట్స్, రెస్టారెంట్లు, దాబాలను పోలీసు అధికారులు విస్తృతంగా తనిఖీ చేశారన్నారు. జిల్లాలోని 32 పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఉన్న 75 లాడ్జిలు రిసార్ట్స్ హెూటళ్లను పోలీసు అధికారులు తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్ నుండి డిఎస్పి స్థాయి అధికారుల వరకు పాల్గొన్నారన్నారు. నేరాలకు పాల్పడేవారు, బెట్టింగ్ లు నిర్వహించే వారు, గంజాయి సేవించే వారు, ఇతర పలు అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు సహజంగా



తాత్కాలిక ఆవాసం కోసం వీటిని ఎంచుకుంటారన్నారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలకు గురించిన సమాచారం ఉన్న యెడల సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని (లేదా) డయల్ 100/112 నెంబర్ లకు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎస్పీ తెలిపారు.

## కూచినపూడిలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండలంలోని కూచినపూడి గ్రామంలో ఆదివారం రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా కొలసాని రాము మాట్లాడుతూ రాజకీయాలలో విజినరీ అనగానే టక్కున గుర్తొచ్చే పేరు చంద్రబాబు అన్నారు. ఆయన పాలనలో టెక్నాలజీని వినియోగించడం వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టడంలో ఆయన ఆధ్యుడని తెలిపారు. ఈ సందర్భంగా కేకులు కత్తిరించి పంపిణీ చేశారు చంద్రబాబుకి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఓగిబోయిన వెంకట్ యాదవ్, నల్లపాటి ఎల్లయ్య, నీటి సంఘాల అధ్యక్షులు రాగం కళ్యాణ్, ఎంపీటీసీ సురేంద్ర, పట్టణ అధ్యక్షుడు కేశన ఎల్లారయ్యా, సాంబశివరావు, శ్రీనివాసరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

కొల్లూరు, మేజర్‌న్యూస్: దళితవాడలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కనగాల మధుసూదన్ ప్రసాద్. ఆధ్వర్యంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు75వ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి,చంద్రబాబు నాయుడు ఫోటో కి పాలాభిషేకం చేసి,మజ్జిగ మరియు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది,

## రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



మార్కాపురం, మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రెడ్డి సంక్షేమ సేవా సంఘం మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గడియార స్తంభం దగ్గర మనం ఏర్పాటు చేసిన వట్టి చలివేంద్రం దగ్గర అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ యొక్క అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహక రించినటువంటి దాత క్రీ శేషులు కూలూరి పెద్దిరెడ్డి ధర్మపత్ని వెంకట నరసమ్మ గార్ల జ్ఞాపకార్థం వీరి కుమార్తె కూలూరి పద్మా లక్ష్మి మార్కాపురం రెడ్డి కాలేజీలో లెక్చరర్‌గా పనిచేసి ప్రస్తుతము నెల్లూరులో లెక్చరర్‌గా పని చేస్తున్నప్పటికీ కార్యక్రమానికి సహకరించిన మేడంకి మన రెడ్డి సంక్షేమ సేవా సంఘం తర ఫున ధన్యవా దాలు తెలిపారు. కార్యక్రమానికి రెడ్డి సం ఘం పట్టణ అధ్యక్షులు తిరుమ లరెడ్డి రాంరెడ్డి, రూలర్ అధ్యక్షుడు కుందూరు రమణారెడ్డి, గోరంట్ల చిన్న వెంకటరెడ్డి ,గుంటక భాస్కర్ రెడ్డి ,కం దుల లక్ష్మిరెడ్డి, చిట్టి రెడ్డి నరసింహారెడ్డి, చదల వాడ రామ్ రెడ్డి, హనుమారెడ్డి, కందుల బలరామిరెడ్డి, సాదుల యోగి రెడ్డి, ఎస్వి రమణా రెడ్డి, వెన్న వెంకటరెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు మిత్రులు పాల్గొనడం జరిగింది.

## పిల్లలపై నిఘా ఉంచాలి: అర్బన్ సిఐ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: తమ పిల్లలపై తప్పనిసరిగా తల్లిదండ్రులు నిఘా ఉంచా లని గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ విజ్ఞప్తి చేశారు. వేసవి సెలవులు వచ్చిన నేపథ్యంలో తమ పిల్లల్ని అనవసరంగా ఎండకు తిప్పకుండా తల్లితండ్రులు జాగ్రత్త వహించాలని ఇక మీ ప్రాంతాలలో ఉన్న చెరువులు, బావులు, కుంటలలో మీ పిల్లలు ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. తమ పిల్లలపై నిరంతరం తల్లిదండ్రులు నిఘా ఉంచి సంరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



నిజాంపట్నం, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నిజాంపట్నం లో జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆయన నివాసంలో చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు టిడిపి , జనసేన ,నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అందిపుచ్చుకున్నారని పీజీలో ఉండగానే రాజకీయ అరం గ్రే ట్రం చేసాడన్నారు. చంద్రబాబు నాయుడు ఆ పేరే ఒక బ్రాండ్ ఆయనది అసాధారణ ప్రస్థానం అలుపెరగని ప్రయాణం అని కొనియాడారు. 75 వ సంవత్సరాలు వచ్చినప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పరిపాలన అందిస్తున్నారని అలాగే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చంద్రబాబు స్ఫూర్తితో ముందుకెళ్తూ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననాలు పొందుతూన్నారని సుబ్బయ్య తెలుగు చేశారు. ఈ సందర్భంగా భారీ కేకును కత్తిరించి చంద్రబాబు జిందాబాద్ అనగాని నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలుతో కేకును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు నరేష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పచ్చిపట్ల గంగరాజు, నియోజకవర్గ బీసీ సంక్షేమ నాయకుడు కొనికి వెంకటరావు, టిడిపి నాయకులు గాలి రాజు, కేసర మోహన్ రావు, కన్నా మీరయ్య, నాయ కులు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలు



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: నాలుగు దశాబ్దాల తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, అమరావతి సృష్టి కర్త, పేదరికనిర్మూలనే లక్ష్యంగా విజన్,2047 కోసం అహర్నిశలు పని చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి 75 వ పుట్టిన రోజు సందర్బంగా పెద్దారవీడు గ్రామం టీడీపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యక ర్తలు కేక్ కట్ చేసి చంద్ర బాబుగారికి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమములో గొట్టం. రామ నారాయణరెడ్డి, కోలగట్ల. శివారెడ్డి, పొందుగుల. వెంకటేశ్వరరెడ్డి, గొట్టం ప్రతాపరెడ్డి, కోలగట్ల. శివ శంకర్ రెడ్డి గొట్టం. శివశంకర్ రెడ్డి.బొచ్చు. వెంకటేశ్వర్లు రెడ్డి,గొట్టం. రామాంజ నేయ రెడ్డి, కొలగట్ల. వెంకటరెడ్డి, గాజులపల్లి. శీను, కొలిపర. మల్లికార్జున్, శంకర్ యాదవ్,రాంబాబు,దుగ్గెం. డేనియల్, వేశాపోగు. సాల్మన్ రాజు,వేశపోగు. జయరావు, వేశపోగు. పెద్దయ్య, వేశపోగు. పోలరాజు,పెద్ద వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణం

## చాపల వంశీకృష్ణ ఆధ్వర్యంలో స్వామివారి కళ్యాణోత్సవం - తిలకించిన భక్తులు, అలరించిన కోలాట ప్రదర్శన





కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : శ్రీరామ నవమి ఉత్సవాలలో భాగంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం ఆదివారం సాయంత్రం రామాలయం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగింది. డాక్టర్ చాపల వంశీ కృష్ణ ఆధ్వర్యంలో శ్రీవాణి విద్యానికేతన్, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీరామ్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సంయుక్త నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా డాక్టర్ చాపల వంశీకృష్ణ ఇంటి నుండి పండితులు, పూజారుల వేద మంత్రాల మధ్య మేళతాళాలతో కళ్యాణ ఉత్సవ మూర్తులను కళ్యాణ వేదిక వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. వేద మంత్రోచ్చారణల మధ్య పండితులు కళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. వేలాది మంది భక్తులు రాముడి వివాహ దృశ్యాన్ని చూసేందుకు తరలివచ్చారు . వేదపండితుల నేతృత్వంలో జరిగిన ఈ కల్యాణం భక్తుల మనసులను పరవశింప జేసింది. ఈ కార్యక్రమంతో ఊరంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కళ్యాణానికి ముందు హాస్పిటల్ సిబ్బంది ప్రదర్శించిన కోలాటం ఆద్యంతం ఆసక్తికరంగా సాగి గ్రామస్తులందరినీ ఆకట్టు కుంది. కళ్యాణం అనంతరం గ్రామం మొత్తం సుమారు ఐదు వేల మందికి అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికి తోడ్పడిన వివిధ రంగాల ప్రముఖులను గ్రామస్తుల ందరూ కలిసి ఘనంగా సత్కరించారు. గ్రామంలో విద్యాభివృద్ధికి చేసిన కృషికి గాను రిటైర్డ్ టీచర్ మోపిదేవి వెంకటేశ్వర్లుని, గ్రామ అభివృద్ధికి చేసిన కృషికి గాను రిటైర్డ్ దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెయ్యాల వెంకటేశ్వర్లుని, సామాజిక సేవా రంగం నుండి బుక్కాపురం వెంకట నాయుడుని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. గ్రామంలోని మూడు పాలేల కాపులు, సమ్మిడులు, పూజారులు, వినుకొండయ్య, శ్రీవాణీ విద్యానికేతన్ కరెస్పాండెంట్ చాపల కొటేశ్వర రావు, శ్రీరామ్ బిల్డర్స్, డెవలపర్స్ డైరెక్టర్ చాపల శ్రీనివాసులు, శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు ప్రముఖ గర్భ కోశ వైద్య నిపుణురాలు డాక్టర్ చాపల శాంత కుమారి, మల్టీస్పెషాలిటీ వైద్యులు, కుటుంబ సభ్యులు, గ్రామప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దర్శి నియోజకవర్గంలో చంద్రన్న పుట్టినరోజు వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం దర్శి నియోజకవర్గంలో ఊరూరా పండుగ వాతావరణం లో జరుపుకున్నారు. దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఐదు మండల కేంద్రాలలో, గ్రామాలలో జన్మదిన వేడుకలు పండుగలా జరిగాయి. ఈ సందర్భంగా కూటమి అభిమానుల మధ్య కేక్‌కట్ చేసి అన్నదానాలు నిర్వహించి, పూజా కార్యక్రమాలు జరిపారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, అనాధాశ్రమాలలో వృద్ధులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు, మాజీ ఎమెల్యే స్వర్గీయ నారపుశెట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య మార్కెట్ యార్డ్ చైర్మన్, దారం నాగవేణి సుబ్బారావు, పుల్లల చెరువు చిన్న,దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు శివ కోటేశ్వరరావు, జూపల్లి కోటేశ్వరరావు, నారపుశెట్టి మధు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన త్రిపురాంతకం లో మాజీ మండల పార్టీ కన్వీనర్ మోటకట్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా చంద్ర బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. త్రిపురాంతకంలోని గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే గల దివంగత మాజీ మండల పరిషత్ అధ్యక్షులు సీనియర్ తెలుగుదేశం నాయకులు మోటకట్ల పెదనాసర రెడ్డి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులను కార్యకర్తలను అభిమానులను అక్కడ చేర్చుకొని ఘనంగా 75 వ జన్మదిన వేడుకలను చేసుకునేందుకు 10 కేజీల కేకును కట్ చేసి ఆనందోత్సాహాలతో జరిపారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ వలరాజు యాదవ్ సాగర్ ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎం రామిరెడ్డి పలుగ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలని కోరుకుంటూ ఆయన జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు.

## చంద్రబాబు ఆలోచనలు, అనుభవాలే రాష్ట్రానికి శ్రీరామరక్ష: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన లు, అనుభవాలే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. చంద్రబాబు 75 వ జన్మదిన వేడుకలు ను డాక్టర్ లక్ష్మి ఆధ్వర్యంలో దర్శిలో ఘనంగా నిర్వహించారు.నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, గత పాలకులు విధ్వంసంతో అచేతనావస్థకు చేరిన రాష్ట్రాన్ని, సర్వం కోల్పోయిన ప్రజల్ని రక్షించేందుకు అలుపులేకుండా రేయింబవళ్లు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి కి గొట్టిపాటి లక్ష్మి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ గోడపత్రికను ఆవిష్కరించిన ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏప్రిల్ 24 నుండి ఒంగోలులో నేషనల్ లోకల్ గవర్నమెంట్స్ ఛాంబర్, గ్రామ స్వరాజ్య సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవ గోడ పత్రికను పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. 24 నుండి 27వరకు జరిగే ఈ సదస్సులో సర్పంచులు, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొనాలని, ఎంపిక చేసిన వారికి బెస్ట్ లోకల్ లీడర్ అవార్డులు కూడా ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు నేషనల్ లోకల్ గవర్నమెంట్స్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి జి. వీర భద్రాచారి తెలిపారు.



## ఘనంగా సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ పుట్టినరోజు సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి ఎంపీపి తాటికొండ శ్రీనివాసరావు శాగం కొండారెడ్డి షేక్ కాలేశా వలి మెడగం వెంకటేశ్వర్ రడ్డి తదితరులు కేక్ కట్ చేశారు. సందర్భంగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ నిస్వార్థ సేవకుడు ముస్లిం మైనార్టీ బీసీ వర్గాల ఆరాధ్య దేవుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ఉండాలని దేవదేవుడు వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నాను తెలిపారు. కార్యక్రమంలో ఐ.శ్రీనివాసరెడ్డి యాతం శ్రీనివాస్‌రెడ్డి రాచకొండ వెంకటరావు, జాస్తి శ్రీనివాసరావు ఆర్ పరిశుద్ధరావు .సాగర్ .తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## హైస్కూల్లో ప్రాథమిక తరగతులు విలీనం విరమించుకోవాలి

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 900 ఉన్నత పాఠశాలలో 3,4,5 తరగతులను అలానే కొనసాగించాలని, అంతటితో ఆగకుండా 1,2 తరగతులను కూడా హైస్కూల్లో విలీనం చేస్తామని విద్యా శాఖ పేర్కొనటం సమంజసంగా లేదు. 117 జీవో పూర్తిగా రద్దు చేసి హైస్కూల్లలోని 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోకి వెనక్కి పంపి ప్రాథమిక పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తుంటే ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు 1,2 తరగతులను కూడా హైస్కూల్లో విలీనం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కాబట్టి ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతులను వెనక్కి పంపవలెనని, 1,2 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోనే ఉంచవలెనని,1,2 తరగతులను హైస్కూల్లలో విలీనం చేసే ఆలోచనను విరమించు కోవలెనని రాష్ట్ర కార్యదర్శి కె.వి.జి.కీర్తి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు బి.వెంకట రావు, గౌరవ అధ్యక్షులు ఎ.అమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి యన్. లక్ష్మీ నారాయణ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బి.అశోక్ కుమార్, ఐఫియా కౌన్సిలర్స్ యం. రాఘవ రావు పి.వి. సుబ్బా రావు తదితరులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ప్రాథమిక పాటశాలల్లో ఒకే విధంగా ఉపాధ్యాయుల కేటాయింపు ఉండాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎంపి మాగుంటను కలసిన గొట్టిపాటి లక్ష్మీ దంపతులు




ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని ఆదివారం దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఆమె భర్త టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని పూర్తి ఆరోగ్యంతో తిరిగి వచ్చిన సందర్భంగా ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో మాగుంటని మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛం అందజేశారు. ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పలు వైద్య సలహాలు, జాగ్రత్తలను సూచించారు. గొట్టిపాటి లక్ష్మీ వెంట మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి ఎయంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న ఐదు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సంతమాగులూరు శాఖ గ్రంధాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథ పాలకులు బాదం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధికి ట్రేడ్ మార్క్ చంద్రబాబు: గొట్టిపాటి లక్ష్మి







ముండ్లమూరు మేజర్ న్యూస్. అభివృద్ధి కి ట్రేడ్ మార్క్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముండ్లమూరు లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి గొట్టిపాటి లక్ష్మి పూలమాల వేసినివాళ్ళు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి చంద్రబాబు కు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, సర్పంచ్ లు గజ్జెల సుబ్బారెడ్డి, కూరపాటి నారాయణ స్వామి, చిమ్మిరి కొండయ్య, మాజీ సర్పంచ్ లు బద్రి గోపాల్ రెడ్డి, ఇందూరి పిచ్చి రెడ్డి, చావా బ్రాహ్మయ్య, నిడమానూరి శ్రీను, జిల్లెల ముడి పార్వతి చౌదరి, మానం నరసింహా రావు, మాజీ యంపిటిసి లు సుంకర రాఘవరెడ్డి, జంపని శ్రీను, టిడిపి నాయకులు బిజ్జం సుబ్బారెడ్డి, గుద్దేటి నారాయణ రెడ్డి, గుడాల సాంబ శివారెడ్డి, కట్టా వెంకం బొట్లు, వడ్లమూడి శ్రీను, కుమ్మిత పేరా రెడ్డి, ముండ్లమూరు మండలం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### వృద్ధాశ్రమంలో నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

దర్శి, మేజర్‌న్యూస్. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు సంద ర్భంగా కురిచేడు రోడ్ లోని సాయిబాబా వృద్ధాశ్రమం లో కేక్ కట్ చేసి వృద్ధులకు దుప్పట్లు, మంచాలు, అన్నదానం ను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, మాజి శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు అందచేశారు. ఈ కార్యక్రమం లో దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, మోడీ వెంకటేశ్వర్లు, పుల్లల చెరువు చిన్న, వాసు, జూపల్లి కోటేశ్వరరావు, క్లస్టర్స్ నారపుశెట్టి మధు, అంకయ్య, దర్శి మండలం లోని ఫీల్డ్ అసిస్టెంట్ లు, నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మహిళలు, క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు

### ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: విజనరీ కలిగిన లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు75వ జన్మదిన వేడుకలు నియోజకవర్గం లోని వేమూరు మరియు కొల్లూరు మండల కేంద్రాలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి వేమూరు శాసనసభ్యులు ఆనందబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని చంద్రబాబు నాయుడు జన్మదిన కేక్ లను కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం రెండు కళ్ళుగా భావించి చంద్రబాబు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి అకుంటిత దీక్షతో పని చేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయ కులు జె విజయ్ బాబు, గొట్టిపాటి భాను గంగాధర్, మైనేని మురళీ కృష్ణ, అమ్మిశెట్టి కిషోర్, కొండ్రు బుల్లయ్య, వేల్పుల రవి ప్రసాద్, గంటా స్వాతి, కోగంటి శీను బాబు, మన్నే పసి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా మండల గ్రామాల్లో చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు టిడిపి శ్రేణులు ఆనందో త్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు.

## గరుడ వాహన సేవలో మాజి ఎమ్మెల్యే అన్నా కుటుంబం



మార్కాపురం, మేజర్ న్యూస్. మార్కాపురం ఇలవేల్పు శ్రీదేవి, భూదేవి శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి బ్రహ్మోస్తవాల సందర్భంగా గరుడ వాహన సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం వైస్సార్సీపీ సమనవ్యయకర్త అన్నా రాంబాబు ధర్మపత్నీ దుర్గాకుమారి మరియు తనయుడు అన్నా కృష్ణచైతన్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ తల్లి గుడిలో పూజలు ప్రారంభించిన ఎమ్మెల్యే



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల అధిష్టాన దేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం 108 కల శాలతో విశేష అభిషేకం, అర్చన, మహా కుంభ హారతి పూజలలో పాల్గొని ప్రారంభించారు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన. అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేలాదిమంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఎమ్మెల్యే తో పాటుగా బాపట్ల అధిష్టాన దేవత శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానం కమిటీ సభ్యులు రైతు రాము తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ తల్లి గుడి ప్రతిష్ఠలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి





మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం మండలంలోని గోగులదిన్నె గ్రామంలో జరిగిన ఎల్లమ్మ తల్లి గుడి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి మరియు గ్రామస్తులుపాల్గొన్నారు. అలాగే మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి, మరియు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ లు కలసి కంభం సెంటర్ లోని బాలికల ఉన్నత పాఠశాల వద్ద చలివేంద్రాన్ని, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి పలు భోజన కార్యక్రమాలను మరియు అల్పాహార విందులను ప్రారంభించారు.



## అలుపెరుగని యోధుడు సీఎం చంద్రబాబు నాయుడు

### ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అలుపెరుగని కృషి చేస్తున్న యోధుడు సీఎం చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్ లో పట్టణ టీడీపి అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జయంతి వేడుకలు ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరైన ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి స్థానిక నాయకులతో కలిసి కేకు కట్ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భావి తరాల భవిష్యత్తు కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న మహానేత చంద్రబాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, వివిఆర్ మనోహరరావు ,బేరి పుల్లారెడ్డి ,రోషన్ సంధాని, చింతలపూడి తిరుపాలు ,బుల్లా బాల బాబు ,వై శ్రీనివాసులు రెడ్డి ,వాజిదా జనసేన నాయ కులు వరికూటి నాగరాజు ,ఆంజినాయుడు తదితరులు ఉన్నారు

## పేదరికం లేని సమాజమే సీఎం ధ్యేయం: గొట్టిపాటి హర్షవర్ధన్



అద్దంకి, మేజర్‌న్యూస్: పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తనయుడు యువనేత హర్షవర్ధన్ అన్నారు. తెలుగుయువత అధ్యక్షులు వడ్డవల్లి పూర్ణచంద్రరావు నేతృత్వంలో రాజీవ్ కాలనీ వద్ద జిల్లాస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్టు టోర్నమెంటును ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు జరిపించారు. కేకు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చేసుకుని రాష్ట్రానికి దిక్సూచీగా పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందరూ అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన చేపట్టిన పీ4 విధానం మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంద న్నారు. క్రికెట్టు టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని యువతకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కంపా రజని, మాగులూరు తిరుపతమ్మ, కొణిజేటి విజయలక్ష్మి, తెదేపా నేతలు కాకాని అశోక్, చిన్ని శ్రీనివాసరావు, గార్లపాటి శ్రీనివాసరావు, కోనేటి అనిల్, చుండూరి మురళి సుధాకర్, చిలుకూరి అనిల్, అంకం నాగరాజు, రాజేష్, కరిముల్లా, బిల్లపాటి రామాంజనేయులు, శివకృష్ణ, రమణ, వెంకట్రావు తదితరులున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన గొట్టిపాటి లక్ష్మి





దర్శి, మేజర్‌న్యూస్: పేదల పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిది అని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. డాక్టర్ లక్ష్మి నివాసం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన26,06,803 రూపాయల చెక్కులును, ఎల్. ఓ. సి లను లబ్దిదారులకు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అందచేశారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి–సుబ్బారావు, నియోజకవర్గం లోని మండల పార్టీ అధ్యక్షులు, వివిద హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల స్వామి కళ్యాణం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బద్దిపూడి గ్రామంలో శ్రీ సీతారాముల స్వామి దేవస్థానంలో స్వామి వారి కళ్యాణం, ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమం ఆదివా రం అంగరంగ వైభవం జరిగింది. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా గ్రామస్తులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కూనం బ్రహ్మానందరెడ్డి, పార్టీ నాయ కులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.





# వాడవాడలా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

మార్కాపురం, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు వేడుకలు మార్కాపురం నియోజకవర్గం అంతటా ఘనంగా నిర్వహించారు. మార్కాపురం శాసన సభ్యులు నారాయణరెడ్డి ఎస్వికెపి కళాశాల క్రీడా మైదానంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి మరియు తెలుగు దేశం నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం ఇదే రోజున చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు మార్కాపురం పట్టణంలోని వేలాది మధ్య ఘనంగా నిర్వహించామని ఇప్పుడు వారి పుట్టినరోజు వేడుకలు వేలాది ప్రజల మధ్య నిర్వహించటం ఆనందంగా ఉందని అన్నారు. ఆరోజున మాట ఇచ్చిన మార్కాపురం ప్రత్యేక జిల్లా త్వరలోనే సాకారం అవుతుంది అని తద్వారా అన్ని నగరాలకు దీటుగా మార్కాపురం పట్టణం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే రెండు ఏళ్లలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తిచేసి రైతులు కళ్ళల్లో ఆనందం చూస్తామని తద్వారా రైతులు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. 3వ రోజున కూడా ఒంగోలు జాతి వృషభ రాజుల పోటీలు సీనియర్ విభాగంలో రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల అన్నదానాలు, పండ్ల పంపిణీ కార్యక్రమం భారీ ఎత్తున చేపట్టారు. ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## అభివృద్ధి సృష్టికర్త చంద్రబాబు : ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు మేజర్న్యూస్: అభివృద్ధికి సృష్టికర్త సీఎం నారా చంద్రబాబు నాయుడు అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. బాబు పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని అన్న క్యాంటిన్ వద్ద పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. అన్న క్యాంటిన్ వద్ద భారీ కేక్ ను కట్ చేసి టీడీపీ శ్రేణులకు భోజనాల ఏర్పాట్లు చేశారు. పటఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాద్, సైబరాబాద్ వంటి మహానగరాలను అభివృద్ధి చేసి ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత చంద్రబాబు గారిదే అన్నారు.. ఆంధ్రరాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కేవలం ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో వారి నాయకత్వంతోనే సాధ్యమని, వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని గిద్దలూరు నియోజకవర్గం తరుపున శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేషావలి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంగులూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు





పంగులూరు, మేజర్న్యూస్: పంగులూరు మండలంలో ముప్పవరం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు తెలుగు దేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముప్పవరం బాలికల వసతి గృహంలో మండల పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా భారీ కేకును కట్ చేసి విద్యార్థిని లకు పంచిపెట్టారు. విద్యార్థులకు మిఠాయిలు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జెకెసి కాలేజ్ ప్రిన్సిపాల్ ఇంటూరి నాగేశ్వరరావు, బాలిన రామ సుబ్బారావు, కర్రీ సుబ్బారావు, కుక్కపల్లి ఏడుకొండలు, పంగులూరు డిస్ట్రిబ్యూటర్ కమిటీచైర్మన్ కుక్కపల్లి ఆంజనేయులు, చింతల సహదేవుడు, రేణింగవరం మాజీ సర్పంచ్ చిన్న, మాగులూరి రమేష్, మాజీ సర్పంచ్ పోనాటి రామాంజనేయులు, మాజీ సర్పంచ్ పచ్చ శ్రీను, మాజీ సర్పంచ్ వలి, గొట్టిపాటి కాజా, నారాయణస్వామి, గ్రామనాయకులు అల్లంనేని బ్రహ్మానందస్వామి, ఇంటూరి పూర్ణయ్య, ఉదయగిరి శంకర్, ఇంటూరు వెంకటేశ్వర్లు, చింతల నాగేశ్వర రావు, నార్నే శీను, ఐటిడిపి అద్దంకి నియోజకవర్గం అధ్యక్షులు మానం రమేష్, తల్లాపనేని అంజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముప్పవరం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ భారీ ఎత్తులో పాల్గొనడం జరిగింది.

## బేస్తవారిపేటలో చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు



బేస్తవారిపేట మేజర్న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు, గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు అశోక రెడ్డి, ఆదేశాల మేరకు బేస్తవారిపేట మండల టిడిపి నాయకులు స్థానిక బస్టాండ్ టిడిపి జెండా వద్ద భారీ కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఆదివారం చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా బేస్తవారిపేట టౌన్ తెలుగుదేశం పార్టీ జెండా వద్ద ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పునూరు భూపాల్రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు దూదేకుల సైదులు , టిడిపి సీనియర్ నాయకులు దూదేకుల ఆదాం, మండల మరియు బేస్తవారిపేట టౌన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబు జన్మదిన వేడుకల్లో సంజీవరెడ్డి...**



కొమరోలు, మేజర్న్యూస్: భావితరాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సేవలు అవసరమని అందుకే అటువంటి వ్యక్తులు ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోమరోలులోని ముత్తుముల సంజీవరెడ్డి నివాస గృహం వద్ద ఆదివారం జరిగిన చంద్ర బాబునాయుడు జన్మదిన వేడుకల్లో ఆయన తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే మొత్తం అశోక రెడ్డి ఆదేశాల మేరకు, సోదరుడు తన గృహం వద్దనే మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల ప్రజల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో పులకుర్తి వెంకటేశ్వర్లు, బిజ్జాల తిరుమలరెడ్డి, సుబ్రమణ్యం, మోహన్ రెడ్డి,ఏలూరి రమణ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు మేజర్న్యూస్: గిద్దలూరు మండలం, కొమ్మునూరు గ్రామంలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ తిరునాళ్ళ మహోత్సవం సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, మండలం అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మరియు స్థానిక నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్న్యూస్: గిద్దలూరు మండలం, కొంగలవీడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సరస్వతీ దేవి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న లకుమారపు వెంకటేశ్వర్లు పదవీ విరమణ చేయనున్న సందర్భంగా వారిని పూలమాల శాలువా వేసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ వైద్యశాలను ప్రారంభించిన మంత్రి డాక్టర్ స్వామి

టంగుటూరు మేజర్న్యూస్: టంగుటూరులోని కొండేపి రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన స్విమ్స్ వైద్యశాలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు, టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, స్విమ్స్ వైద్యశాల నిర్వాహకులు కనపర్తి శ్రీనివాసరావు, మండలంలోని పలు గ్రామాలు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పట్టాభిరాముని కళ్యాణం, ప్రతిష్ట



మార్కాపురం రూరల్, మేజర్న్యూస్: మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో శ్రీ పట్టాభి రామస్వామి కళ్యాణ, కలశ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరి గింది. ముందుగా కలశ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఊరే గింపు కార్యక్రమం అనంతరం రాములవారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండగగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన కోలాట కార్యక్రమం అందరిని విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు భారీగా పాల్గొని రాములవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించారు.

## ఆలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ముత్తుముల



రాచర్ల మేజర్న్యూస్: రాచర్ల చెరువు సమీపంలో శ్రీ గంగమ్మ తల్లి ఆలయ మొదటి వార్షికోత్సవం సంద ర్భంగా నిర్వహించిన తిరునాళ్ళ కార్యక్రమంలో గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ సభ్యులు, బెస్త సంఘం సోదరులు ఎమ్మెల్యే కు పూలమాల శాలువా ఏసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటిక యోగానంద్ పార్లమెంట్ నాయకులు గోపిరెడ్డి జీవన్ రెడ్డి, కుప్పా రంగసాయి, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య మరియు రాచర్ల పంచాయతీ నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఈస్టర్ పర్వదినాన్ని క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. వేకువజా మున సమాధుల వద్దకు వెళ్లి తమ పిత రులను జ్ఞాపకం చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సమాధులను శుభ్రం చేసు కుని రంగులతో అలంకరి ంచారు. అనంతరం జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో దైవ సేవకులు, ఏసుక్రీస్తు పునరుద్దాన దినం గురించి ప్రత్యేక సందేశాలు అందించారు.వేమూరు లోని రక్షణ సైన్య దేవాలయం, లూథరన్ దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అదేవిధంగా మండల గ్రామాల్లో, భట్టిప్రోలు మండల పరిధిలోని గ్రామాల లోని క్రైస్తవ సోదరులు ఈస్టరు పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని అలకాపురం గ్రామ సమీపంలో బేతాళం వెంకట కృష్ణంరాజు రొయ్యల చెరువులో ట్రాక్టర్లతో గత నాలుగు రోజుల నుండి మరమ్మత్తు పనులు చేస్తున్నా క్రమంలో ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఏపీ 39 కె ఎఫ్ 67 61 ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ అక్కల కనకారెడ్డి రొయ్యల చెరువు కట్టను వెడల్పు చేయుటకు కట్టను దున్ను చుండగా ఆ ట్రాక్టర్ అదుపుతప్పి రొయ్యల చెరువులోనికి పడిపోగా డ్రైవర్ కనకారెడ్డి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం తెలుసుకున్న చందోలు ఎస్ఐ ఎం.వి శివకుమార్ తన సిబ్బందితో నేర స్థలమునకు చేరుకుని విచారించి కేసు నమోదు చేసుకుని తదుపరి దర్యాప్తు కొరకు మృతదేహాన్ని బాపట్ల ఏరియా గవర్నమెంట్ హాస్పటల్ కు తరలించారు.

## ఫలించిన ఎమ్మెల్యే కృషి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కృషితో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కొమ్మమూరు కెనాల్ ద్వారా సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కు త్రాగునీరు విడుదల చేశారు. బాపట్ల మునిసిపల్ కమీషనర్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి ఆదేశాల మేరకు పురపాలక సంఘం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ (త్రాగునీటి చెరువు )నింపు ప్రక్రియను మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్.కృష్ణా రెడ్డి దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రస్తుత నీటమట్టం15 అడుగులు ఉండగా రానున్న 7,8 రోజులలో పూర్తి స్థాయి 24 అడుగుల నీటిమాట్టాన్ని నింపుతామ్మన్నారు.ఇప్పటికే పట్టణము నందు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా ప్రతిరోజు చేస్తున్నామని అన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రముఖ్యమంత్రి, స్వర్ణాంధ్ర ప్రదేశ్ సృష్టికర్త, టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలను ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ కూటమి నాయకులు, ప్రజాప్రతి నిధులు, అభిమానుల ఆనం దోత్సా హాల మధ్య వెంగయ్య, నాయ కులు కేక్ కటింగ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ వెంగయ్య, మండల తెలుగు యువత అధ్యక్షుడు బత్తుల రమణ య్య,క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, చెర్లోపల్లి సర్పంచ్ కామనబోయిన రమణమ్మ వెంకట స్వామి, నాయకులు పి.నరస య్య(ఉపసర్పంచ్), ఏ.రామ కృష్ణం రాజు,మన్నేపల్లి కార్తీక్ నాయుడు, సంగి శెట్టి వెంకటేశ్వర్లు, కె.మహబూబ్ బాషా,బత్తుల వెంకటాద్రి, బండారు వెంకటరామయ్య, నన్నసాని వర లక్ష్మయ్యయాదవ్, బి.వెంకటరమణ,డాక్టర్ షేక్ అక్బర్, ఖాజావలి, చావా శేఖర్,కె.వెంకట కొండయ్య,కె.తిరపతయ్య, కె.ప్రసా ద్,ఇండ్ల లక్ష్మణ్, భూషణం, నాగరాజు పలువురు నాయ కులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు: ఎమ్మెల్యే మాలకొండయ్య





చీరాల, మేజర్‌న్యూస్: చీరాల విజనరీ లీడర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు వేడుకలు చీరాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి.. అనంతరం రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి నివాళులర్పించి ర్యాలీగా గడియార స్తంభం దగ్గర కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య మాట్లాడుతూ ఐదేళ్ల అంధకారంలో ఉన్న ఏపీలో తిరిగి వెలుగులు నింపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి సీఎం చంద్రబాబు అని గుర్తు చేశారు. 75 ఏళ్ల వయసులో కూడా 20 ఏళ్ల నవ యువకుడిలా మన నాయకుడు ప్రజల కోసం 18 గంటలు పని చేస్తున్నారని చెప్పారు. చంద్రబాబు తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, పోలవరం, రాజధాని నిర్మాణం పూర్తవుతయాన్నారు.అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీతో టీచర్ల నియామకం హామి నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థులకు నారా లోకేష్ గారు హామీ ఇచ్చారని.. నేడు మాటకు కట్టుబడి డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయడం గొప్ప విషయమామన్నారు. కార్యక్రమంలో ఎం ఎసి చైర్మన్ కౌతవరపు జనార్ధన్, పట్టణ అధ్యక్షుడు గజ్జవల్లి శ్రీనివాసరావు, పురుషోత్తం, చంద్ర పాల్గొన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సిఎస్ పురం,మేజర్‌న్యూస్: ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్ట పాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వ హణాధికారి గిరిరాజు నరసింహబాబు,దేవస్థానం ధర్మకర్త కె.చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజే శారు. ఈసందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు.ఈకార్యక్రమంలో దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి దంపతులు కుటుంబసభ్యులు, ట్రస్టుబోర్డు మాజీసభ్యులు చావాసుబ్బయ్య, జిలకర నారాయణ మూర్తి, స్థానికులు తవ్వాసంజయ్, శేషారెడ్డి, సుబ్బారాయుడు,దేవస్థానంసిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రాజకీయ విలువలు పాటిస్తూ భవిషత్ తరాలకు భరోసానిచ్చే గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మండల టీడీపీ నాయకులు ఏపూరి భూపతిరావు అన్నారు.కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు జన్మదిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూపతిరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పమిడి భాస్కరరావు ,నక్కల వెంకటస్వామి, షేక్ బాజి,మాడా శ్రీనివాసరావు, మాడసాని బాలాజీ,చిలకల సురేంద్ర,పిట్ల వసంతరెడ్డి, కట్టా సుజాత,చీరాల శ్రీనివాసరెడ్డి, ముసలయ్య,ప్రకాశరావు,బుల్లియ్య, శేషాద్రి, చంద్రశేఖర్ రెడ్డి, పఠాన్ అహ్మద్ బాష,మెకానిక్ బాబు,యిర్మియా,రావి రాంబాబు రెడ్డి,సమ్మెట నాగేంద్రరెడ్డి,రామరాజు, మునిపల్లె చిన్న, కరిముల్లా ఖాన్,హైదరాబాద్ వలి పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగ వేడుకల్లో నాయకులు




సిఎస్ పురం, మేజర్‌న్యూస్: యేసుక్రీస్తు ప్రభువు శిలువ అనంతరం పునరుత్థానం అయిన రోజును పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయం సమీపంలోని యహెూవాయిరే ప్రార్ధనామందిరం నందు జరిగిన ఈస్టర్ వేడుకల్లో మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, పట్టణానికి చెందిన పంచాయతీ వార్డుమెంబర్,యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రార్ధనామందిరం నిర్వాహకులు పాస్టర్ శ్యామ్యూల్ రాజు,బ్రదర్ రాజమోహన్ ప్రత్యేక ప్రార్థనలు చేసి నాయకులను ఆశీర్వదించి శుభాభినందనలు తెలిపారు. ఈసందర్భంగా వెంగయ్య, నాయకులు క్రైస్తవ సోదరులకు భక్తులకు యేసుక్రీస్తు ప్రభువు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, క్లస్టర్ ఇంచార్జి యన్.సి.మాలకొండయ్య, యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు,బత్తుల వెంకటాద్రి, కె.వెంకటకొండయ్య,చావాశేఖర్,కామనబోయిన బ్రదర్స్,నిర్వాహకులు పాస్టర్ శామ్యూల్ రాజు,బ్రదర్ రాజమోహన్, పలువురు క్రైస్తవ సోదరులు భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి అనంతరం బాపట్ల పట్టణంలోని ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి,బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జతిన్ శ్రీనివాస్ నమిష్‌లను ఆశీర్వదించిన నామన



బాపట్ల, మేజర్‌న్యూస్: గుంటూరు పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త చందు ఢిల్లీ బాబు కనకదుర్గ కుమారులు జతిన్ శ్రీనివాస్, నమీష్‌ల పంచల బహుకరణ కార్యక్రమంలో పాల్గొని వారిని ఆశీర్వదించిన బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ.

## శివరామకృష్ణ కుటుంబానికి సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గౌడపాలెంలో కాటూరి శివరామకృష్ణ (సాంబయ్య) మరణించారు. పేరలి నరసయ్య మరియు తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పేరలి బాలకృష్ణమూర్తి గారి సహాయ సహకా రంతో గ్రామస్తులు ఈవూరి శ్రీనివాసరావు ,కాటూరి చిన్ని , గేరా ఏసుబాబు ,విక్టర్ బాబు ,జక్రయ్య, విజయరాజు తదితరుల చేతుల మీదగా 5000 రూపాయలు మట్టి ఖర్చులకు అందించడం జరిగింది. డాక్టర్ బాలకృష్ణ మూర్తి శివరామ కృష్ణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అపరచాణిక్యుడు సీఎం జన్మదిన వేడుకలు



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: పెద్దదోర్నాల్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద.మన ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి. జనసేన అధ్యక్షులు. కేతి. వెంకట మురళి. మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి. హారిక. ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు వీరాభిమానులు. చంద్రబాబు నాయుడు పేరుమీద కేకును తయారుచేయించి కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ అపర చాణిక్యుడుగా పేరుందిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలు పెరగని ముఖ్యమంత్రిగా ఆంధ్ర రాష్ట్ర ప్రజల సమస్య కొరకు నిరంతరము పోరాడుతున్నాడని పేద ప్రజల అభ్యున్నతి కొరకు అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారని దేశంలోనే బెస్ట్ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకోవాలని 75 సంవత్సరాల వయసులో కూడా నిరంతరం ప్రజల కొరకు ప్రజల సంక్షేమం ధ్యేయంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం టిడిపి నాయకులతో కలిసి మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి.హారిక.ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు. బ్రెడ్. పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ. శేషాద్రి. వల్లపునేని. కాశయ్య చంటి. ఈదర మల్లయ్య. ఈ. దేవయ్య. ఎస్కే. మంజూరు. ఎస్కే. సమ్మ ద్. చల్ల .వెంకటేశ్వర్లు. కటికల దానం. కటికల. శ్రీనివాసరావు. రామ్‌శెట్టి. కృష్ణ. జనసేన నాయకులు గుర్రాల. ప్రసాద్. తంగిరాల .చెన్నారెడ్డి. తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### బదిరుల పాఠశాలలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు స్థానిక చీమకుర్తి పట్టణంలోని ఎస్ కే ఆర్ చెవిటి మూగ పిల్లల ఆశ్రమ పాఠశాలలో బాబు యువసేన ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా తెలుగుదేశంపార్టీ నాయకులు పునాటి.వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని కేకు కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబు యువసేన అధ్యక్షులు ఓరుగంటి. పని కుమార్ మండల పార్టీ అధ్యక్షులు. గొట్టిపాటి రాఘవరావు మండల పార్టీ కార్యదర్శి వేల్పుల శ్రీనివాసరావు సి వి ఎన్ ప్రసాద్ అవని గడ్డ శేషారావు, ఎనికపాటి. కృష్ణా. పాఠశాల ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.







### గీతా నర్సింగ్ హోంలో....

పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాలమేరకు ఆదివారం స్థానిక గీత నర్సింగ్ హోమ్ లో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ స్వర్ణ గీత ఆధ్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీఎం చంద్రబాబు భారీ జన్మదినకట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. నిన్ను నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల టిడిపి ప్రధానకార్యదర్శి కాటూరి శీను, దంతులూరి వెంకట్రావు, చాగంటి రాజశేఖర్, పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖాసీం, పీవీ సురేష్, కారం శెట్టికిషోర్, ఏటూరి సుబ్బారావు, బుసిరాజు నాగరాజు, కాకునూరు సూర్య , శివ జయంత్, మహిళా కార్యకర్తలు షేక్ మస్తాన్‌బి, ఖాజాబీ, విజయ పాల్గొన్నారు.

### పెద్ద బస్టాండ్ సెంటర్లో...

సీఎం చంద్రబాబు నాయుడు భారీ జన్మదిన కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం ప్రముఖవిద్యుత్ కాంట్రాక్టర్ తానికొండ వెంకట్రావు, టిడిపి నాయకులు గోగినేని రమణయ్య, కాటూరి హనుమంతరావుల ఆధ్వర్యంలో పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్,మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ సయ్యద్ ఇమాం సాహెబ్, మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య,మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, కల్లూరి సోమయ్య, మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, షేక్ యాసిన్, మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీస బేగం,చిన్న చెరువు, పెద్ద చెరువు నీటి సంఘం అధ్యక్షులు చాగంటి వెంకట్రావు, షేక్ మస్తాన్ వలీ, షేక్ అల్లాబకాష్, బొడ్డు సుబ్బయ్య, ముని శ్రీను, కోకా కృష్ణ, మాజీ వార్డు సభ్యులు రోళ్ళ శీను, షేక్ మస్తాన్ వలీ, ఎండి గౌస్, ముల్లా రబ్బాని, వీరిశెట్టి సురేష్, షేక్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### కాటూరివారిపాలెం గ్రామంలో...

సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఆదివారం నగర పంచాయతీ పరిధిలోని కాటూరివారిపాలెంలో మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వినర్లు కాటూరి హనుమంతరావు, ఉప్పు వెంకట బాబు, చిన్నచెరువు నీటి సంగం అధ్యక్షులు చాగంటి వెంకట్రావు, ఐటీడీపి అధ్యక్షులు రావిపాటి ఆంజనేయులు, చెన్నారెడ్డి వెంకటేష్, కొల్లా నరేంద్ర, కాటూరి వెంకట్రావు, కట్ల శ్రీను, టీఎన్ఎస్ఎఫ్ మాజీ అధ్యక్షులు మామిళ్లపల్లి వెంకటేశ్వర్లు (ఎంపీ) తదితరులు పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

జరుగుమల్లి మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఆదివారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో టిడిపి నాయకులు మండల టిడిపి కన్వీనర్ పోకూరి రవీంద్రబాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయా గ్రామాల్లో టిడిపి నాయకులు ముఖ్యమంత్రి పూలమాలవేసి ఈ జన్మ దిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు పేదల కోసం టిడిపి ప్రభుత్వం పని చేస్తుందని దావ గూడూరు మాజీ సర్పంచ్ సిహెచ్ బ్రహ్మేంద్ర పేర్కొన్నారు.

### పెద్ద దోర్నాలలో...

పెద్దదోర్నాల్లోముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . జన్మదినం సందర్బంగా తెలుగుదేశం పార్టీ టి.ఎన్.టి. యు. సి. జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర. మల్లయ్య ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. తెలుగుదేశంనాయకులు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు. మరియు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఘనముగా జరిగిన ఈస్టర్ ఆరాధన

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల మండల కేంద్రంలోని క్రైస్ట్ చర్చ్ నందు పాస్టర్ బుట్టి .పాల్ స్పర్జన్ అధ్యక్షతన ఈస్టర్ ఆరాధన ఘనముగా దేవునికి మహిమ కరంగా జరిగింది. ఈస్టర్ అనగా యేసుక్రీస్తు కల్వరి సిలువలో సర్వమానావాళి పాపముల ప్రాయశ్చిత్తమై మరణించి, సమాధి చేయబడి మూడవ దినమున తిరిగి లేచిన దినము అని, యేసుక్రీస్తు పునరుత్థానము ద్వారా కలిగే ప్రాముఖ్యమైన మూడు దీవెనలు మనుష్య లందరు నీతిమంతులుగా మార్చబడుట, నిర్మలమైన మనస్సాక్షి పొందుట, నిత్య జీవంలో ప్రవేశించుట అని క్రైస్ట్ చర్చ్ సంఘకాపరి దేవుని దాసులు పాస్టర్ బుట్టి అగస్టీన్ వాక్యపరిచర్య చేసి భారత దేశ క్షేమము మరియు ప్రజలందరి దీవెన నిమిత్తం ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమములో రిటైర్డ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పులుగుజ్జు సామేలు, ఆర్ అండ్ బీ డిపార్ట్మెంట్ కాటి మధు, మాండ్ల వెంకటేశ్వర్లు, ఉరవకొండ.ఏలియా, బొల్లవరం బర్నబా, నర్రా వెంకటరత్నం అధికసంఖ్యలో విశ్వాసులు పాల్గొని క్రీస్తుని ఆరాధించడం జరిగింది.

## రోగులకు అన్నదానం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: యేసు క్రిస్తు ప్రభువు దీవెనలు ఎల్లవేళలా ఆ మానవాలి పట్ల ఉండాలని కోరుకుంటూ చీమకుర్తి నగర వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ.. క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు పాటిబండ్ల సురేష్ .ఆధ్వర్యంలో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు రోగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో గైనకాలజీ డాక్టర్ శ్వేత,జనరల్ డాక్టర్ అనిఫ్, చీమకుర్తి నగర ఐదవ వార్డ్ కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, పాటిబండ్ల యువరాజు,బోడిపోగు యోహాను,పాటిబండ్ల మరియాదాస్, పాటిబండ్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉపాధ్యాయుని సన్మానించిన అప్పిశెట్టి ఉదయ్‌శంకర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు



గిద్దలూరు మేజర్‌న్యూస్: పట్టణము కొంగల వీడు ఏంపీయుపి స్కూలు నందు ఉపాధ్యాయునిగా పదవీవిరమణ చేస్తున్న లకుమారపు వెంకటేశ్వర్లును స్కూల్ నందు గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ శాలువా,పూలమాల తో సన్మానించడం జరిగింది. అంతే కాకుండా ఈ సందర్భంగా అప్పిశెట్టి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది స్టూడెంట్స్‌ను వివిధ రంగాలలో నిపుణులు గా తయారు చేసే అవకాశము ఒక్క ఉపాధ్యాయ వృత్తిలో ఉంటుంది అని దేశ సేవలో ఎంతో కీలకమైన పాత్రను పోషించడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమం లో ఏం ఈ ఓ మరియు ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## పాత కక్షల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య కత్తులు, గొడ్డలతో ఘర్షణ



గిద్దలూరు మేజర్‌న్యూస్ : గిద్దలూరు మండలం అర్బన్ కాలనీకి చెందిన ఇరువర్గాలు రాముని వర్గం, ధనరాజ్ వర్గాల మధ్య ఆదివారం సాయంత్రం గిద్దలూరు మండలం కొండపేట ఆంజనేయస్వామి గుడి సమీపంలో కత్తులతో గొడ్డల్లతో దాడి చెసుకోగా ఇరు వర్గాల వారికి దాదాపు పది మందికి గాయాలు. వారిలో నలుగురికి తీవ్ర గాయాలు.. అందరిని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.









# అట్టహాసంగా 'సిబిఎం' జన్మదిన వేడుకలు

## ఒంగోలులో పార్టీ శ్రేణులు బర్తడే సంబరాలు - కేక్ కటింగ్‌లు, పలు సేవా కార్యక్రమాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: తెలుగు దేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఒంగోలులో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్‌లు కట్ చేసి సిబిఎన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఒంగోలులో పార్టీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

**టిడిపి జిల్లా కార్యాలయంలో...**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినోత్సవ వేడుకలను ఒంగోలులో టిడిపి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లాపార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ బర్తడే కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మోరబోయిన గంగరాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఏ.పి రాష్ట్ర ఖాదీ బోర్డ్ మాజీ చైర్మన్ దాసరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గుమ్మా గంగరాజు, జిల్లా కార్యదర్శులు కేశన శేషమ్మ, గంగవరపు పద్మావతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు రావుల పద్మజ, జిల్లా అంగన్వాడీ అధ్యక్షురాలు ఉప్పలపాటి నాగేంద్రమ్మ, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి మువ్వ శివ, జిల్లా సాంస్కృతిక విభాగం సభ్యులు చల్లా నాగేశ్వరమ్మ, ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి నూతలపాటి పవన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నల్లూరి అశోక్, ఒంగోలు 20వ డివిజన్ అధ్యక్షులు బోయపాటి



హరిబాబు, చిరంజీవి, నరసింహారావు, త్రినాద్, నూరుల్లా, వెంకటేశ్వర్లు వి.సుబ్బారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

**బధిరుల పాఠశాలలో....**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఒంగోలు పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న బధిరుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రకాశంజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బధిరుల పాఠశాల పిల్లల సమక్షంలో చంద్రబాబు నాయుడుకి కేక్ కటింగ్ చేసి, వారికి శుభా కాంక్షలు తెలియజేసిన విద్యార్థులకు బట్టలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లూరి అశోక్, గుమ్మ గంగరాజు, మారబోయిన గంగరాజు యాదవ్, చల్ల నాగేశ్వరమ్మ, కొండరాజు శ్రీనివాస్ యాదవ్, బంక చిరంజీవి, ద్రవిడ దేశం కృష్ణారావు, రాఘవ రాజు, జాలయ్య, శ్రీనివాస్ యాదవ్, సుబ్రహ్మణ్యం, మారుతీ రావు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**29వ డివిజన్‌లో....**

నగరంలోని 29వ డివిజన్‌లో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు అట్ట హాసంగా నిర్వహించారు. కొణిజేడు బస్టాండ్‌లో తెలుగు దేశం పార్టీ కార్యాలయం ముందు డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర-వరలక్ష్మి ఆధ్వర్యంలో డివిజన్ టిడిపి నాయకులు, తెలుగు మహిళలు, కార్యకర్తలు,అభిమానుల మధ్య కేక్ కట్ చేసి అనంతరం గద్దలగుంట ప్రసన్న ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ టిడిపి నేతలు, జనసేన నాయకులు జిల్లా కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, నగర ప్రధాన కార్యదర్శి దండే అనిల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.


**మెగా మెడికల్ క్యాంపు....**

టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు సందర్భంగా

స్మార్ట్ విజన్ చైతన్య కార్డియాక్ సెంటర్ టీం డిజేఆర్ సహకారంతో 33 డివిజన్ అధ్యక్షుడు నల్లూరి రవి ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో33 డివిజన్ ప్రెసిడెంట్ నల్లూరి రవి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామల, డాక్టర్ విష్ణు, పాడిబండ్ల కొమ్మినేని మస్తాన్ చౌదరి, వెంకటేశ్వర్ల మాస్టారు, గంగవరపు కృష్ణమోహన్, మండే శ్రీమన్నారాయణ, బూత్ ఇన్చార్జెస్ భీమవరం ఎల్లమంద, గోనుగుంట్ల యువన, అప్పలనేని ప్రవీణ్ కుమార్, ఏటి బ్రహ్మయ్య, దానబోయిన కృష్ణ బాబు, మాధవరావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో ఎంపి మాగుంట





ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర పరిధిలోని సంఘమిత్ర హాస్పిటల్ సమీపంలోని ఎస్‌జీవిఎస్ కన్వెన్షన్ హాల్లో డా. భైరపనేని రామాంజనేయులు, తిరుమల దేవి దంపతుల కుమారుడు సాయి పవన్ కుమార్, అనూషల వివాహ మహోత్సవానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి హాజరైయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాగుంట వెంట పార్టీ నాయకులు తాతా ప్రసాద్, తదితరలు ఉన్నారు.

# శిద్దా హనుమంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపి మాగుంట






ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రముఖ పారిశ్రామికవేత్త శిద్దా హనుమంతరావుకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపి, ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మాగుంటతో పాటు నాయకులు బంగారు రెడ్డి, తాత ప్రసాద్, అయినా బత్తిన ఘన శ్యామ్, తదితరులు ఉన్నారు.


# శుభకార్యాల్లో ఎమ్మెల్యే దామచర్ల







ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదివారం నగరంలోని పలు శుభ కార్యాల్లో పాల్గొన్నారు. ముందుగా ఒంగోలు నగరంలోని ఎస్‌జీవిఎస్ ఫంక్షన్‌హాల్ నందు బైపనేని రామాంజినేయులు కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం 36వ డివిజన్ నందు రామ చంద్రుని చలపతిరావు షష్టిపూర్తి కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు నగరంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ నందు ఆకుతోట చంద్ర మనముడి నామకరణం కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడ నుండి విజయవాడ నందు కోటపాటి జనార్ధన్‌రావు కుమార్తె నిశ్చతార్థం వేడుకలో పాల్గొన్నారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.



# పాఠశాలల ఉపాధ్యాయుల కేటాయింపు అసంబంధం: బడుగు

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు ఉపాధ్యాయుల కేటాయింపు చాలా అసంబద్ధంగా, గందరగోళంగా ఉందని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ బాపట్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బడుగు శ్రీనివాస్, గుడివాడ అమరనాథ్ ఒక ప్రకటనలో విద్యాశాఖ తీరును ఖండించారు. ప్రతి గ్రామంలో ఒక పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్చి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున 5 గురు ఉపాధ్యాయులను కేటాయిస్తామని పత్రికలలో ఊదరగొట్టిన విద్యాశాఖ అధికారులు ఇప్పుడు 60 రోల్ దాటితేనే 5 గురు ఉపాధ్యాయులను కేటాయిస్తామని మాట మార్చడం ప్రాథమిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయటమేనని అన్నారు. విద్యా వ్యవస్థలో ప్రాథమిక పాఠశాలలు పునాది వంటివి అని వాటిని బలహీనపరచడం అంటే బలహీన పునాదిపై భవనం కట్టడం లాంటిదేనని ఇది విద్యా వ్యవస్థకు పెను ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. రోల్ తో సంబంధం లేకుండా ప్రతి గ్రామం



లో ఒక ప్రాథమిక పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా మార్చాలి. వాటికి పి ఎస్ హెచ్ ఎం పోస్ట్ కేటాయించాలి. వేరు వేరు ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి వేరువేరుగా ఉండడం రైట్ టు ఎడ్యుకేషన్ చట్టానికి విరుద్ధమే. ఫౌండేషన్ పాఠశాలకు 1:30 బీ బేసిక్ ప్రాథమిక పాఠశాలకు 1:20బీ హై స్కూల్ లో ఉన్న ప్రాథమిక పాఠశాలకు 1:10 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి అనేది ప్రాథమిక పాఠశాలలపై వివక్ష చూపడమేనని అన్ని రకాల ప్రాథమిక పాఠశాలలకు ఒకే టి పి ఆర్ ఉండాల న్నారు. అప్పర్ ప్రైమరీ పాఠశాలకు అదనంగా ఉన్న సబ్జెక్టు టీచర్ లను కేటాయించకుండా అందరిని ఎస్ జిటి లనే కేటాయించడం గ్రామీణ ప్రాంతా లలో ఉన్న ఆయా పాఠశాలలపై సవతి ప్రేమ చూపి ంచటమేనన్నారు. 117 జీవో తో గత ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల లను బలహీనపరిస్తే నేటి కూట మి ప్రభుత్వం 117 జీవో సవరణ ఉత్తర్వులు పేరు తో ప్రాథమిక పాఠశాలను మరింతగా బలహీన పరిచే చర్యలకు పూనుకోవటం విస్తుగొలిపే విషయంగా ఉపాధ్యా యులు భావిసు న్నారు. అదేవిధంగా ఈ వేసవిలో జరుగబోయే ఉపాధ్యాయుల బదిలీలు తప్పనిసరిగా మాన్యువల్ కౌన్సిలింగ్ విధానంలో జరుపాలని వెబ్ కౌన్సిలింగ్ విధానం లో అనేక సాంకేతిక తప్పిదాలు ప్రతిసారి జరుగుతున్నాయి కావున ఆ విధానం విడనాడి మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం గా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అమరావతి రాజ్య సృష్టికర్త జన్మదిన వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఎంపీ లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణం వివేకానంద కాలనీలో గల ఎంపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు అమరావతి రాజ్య సృష్టికర్త ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్ రాజేష్ మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాతగా అమరావతి రూపశిల్పిగా 28 సంవత్సరాలకు శాసనసభ్యునిగా 30 సంవత్సరాలకె మంత్రిగా 45 సంవత్సరాలకు ముఖ్యమంత్రిగా 75 సంవత్సరాలకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఆయన చేసిన ప్రయాణం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని, 75 సంవత్సరాల వయసులో కూడా కార్యకర్తలకు అండగా నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రజల వద్దకు తానే స్వయంగా వెళ్లి ప్రభుత్వపరంగా వారు సహాయం అందేలా చర్యలు తీసుకుంటూ ఆయన కొనసాగిస్తున్న పరిపాలన ఈ ప్రపంచానికే ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బోగిరి రామారావు, గవిని దుర్గాప్రసాద్, నక్కా ప్రకాష్, కర్నేటి కొండలు, పాపయ్య, మాడ బుజ్జి బాబు, నర్రా కొండలు, తోట నాగేశ్వరరావు, కె.ప్రసన్న పీలా. సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.




## నిరసన తెలిపిన బిజెపి నాయకులు

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: భారతదేశాన్ని అధికార దుర్వినియోగంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల నేషనల్ హెరాల్డ్ కుంభకోణాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేశారు బాపట్ల జిల్లా భారతీయ జనతా యువమోర్చా నాయకులు. బాపట్ల పట్టణం పెదనందిపాడు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద అంబేద్కర్ స్టాచ్యూ దగ్గర భారతీయ జనతా పార్టీ యువ మోర్చా అధ్యక్షులు నాళం నరేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నాళం నరేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుంభకోణాలు గురించి గత 60 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ భారతదేశాన్ని పరిపాలించి, దేశ వనరులను ఆర్థికంగా మలుచుకొని నల్లధనంగా మార్చి స్విస్ బ్యాంకు లో దాచుకున్నారని విమర్శించారు. మన ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల్లో భారత దేశాన్ని పరిపాలిస్తూ ఒక కుంభకోణం లేకుండా మన దేశాన్ని ప్రపంచంలోనే ఐదు ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టారని తెలియజేశారు. కార్యక్రమంలో మారం మణి, బొమ్మిశెట్టి ప్రసాద్, శ్రీనివాస్, సుజిత్, సూర్య, బాలాజీ, దుర్గాప్రసాద్, సురేష్, మద్దుల వెంకటే శ్వర్లు , బండ్రెడ్డి రజిని, బూర్ల రత్తయ్య, వీరారెడ్డి పాల్గొన్నారు.

## చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: శాఖ గ్రంథాలయం బేస్తవారిపేట నందు ఆదివారం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రియతమ నేత చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భంగా గ్రంథాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమము గ్రంథ పాలకుడు పీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి పాఠకులు విద్యార్థుల విద్యార్థులు మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులుప షో రెడ్డి మోహన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మరియు పూనూరి భూపాల్ రెడ్డి ఎంపీటీసీ సీనియర్ నాయకుడు గుంటుక నరసింహా యాదవ్ ప్రధాన కార్యదర్శి డి సైదులు టౌన్ అధ్యక్షులు జలగం అనిత బూత్ కన్వీనర్ తిగిరెడ్డి భూపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ చిట్టి చల్ల డి శివ మరియు రోషన్ బాబు మరియు డిమాబు మరియు ఎస్కే రసీదు ఎంపీ వెంకట్రెడ్డి మోక్షగుండం మాజీ సర్పంచ్ వై శ్రీను అరుణ్ కుమార్ రమణ టైలర్ పాల్గొన్నారు

## ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి,జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఆవరణలో చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన 35కిలోల కేక్ ను సాయిబాబా కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పుట్టినరోజు అంటే పార్టీ శ్రేణుల్లో పండుగ రోజులా ఉంటుందని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో అనేక ఆనందకరమైన పుట్టినరోజు లు జరుపు కోవాలని ఆకాంక్షిస్తున్నా న న్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ వారసత్యాన్ని ముందుకు తీసుకెళ్లి ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు, గౌరవం తెచ్చిన మహోన్నత నాయకుడైన చంద్రబాబు నాయు డు అడుగు జాడల్లో మనమందరం నడుద్దామ న్నారు. ఈ కార్యక్రమంలో డొక్కు శ్రీనివాసరావు లు,యడ్ల జయశీలరావు, ఉక్కడాల ఆనంద్, కొలుసు పోతురాజు, అదిన బసవపున్నయ్య, యార్లగడ్డ పాండురంగారావు, ఇంతియాజ్, కూరేటి శ్రీనివాసరావు,గాత్రం నారాయణ, బేగ్,వేల్పూరి నాగేశ్వరావు,బడుగు సాంబ శివుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రీస్తు పునరుత్థాన దిన వేడుకలు



కొమరోలు, మేజర్‌న్యూస్: క్రీస్తు పునరుత్థాన దిన వేడుకలను మండలంలో అన్ని ప్రార్థన మందిరాలలో క్రైస్తవ సోదరులంతా ఆదివారం నాడు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోపానిపల్లెలోని ఎస్పీజీ చర్చిలో రెవ బైళ్ళ రమేష్, రెవ బిజెపి జయానందం, బొడ్డువానిపల్లి సిఎస్ఐ చర్చిలో రెవరెండ్ సతీష్ కుమార్, కొమరోలు ఆర్సిఎం చర్చిలో ఫాదర్ జోసఫ్ మరియు సీయోను హోసన్న క్రీస్తు మందిరాల్లో దైవ సేవకులు మందిరాలలో ప్రత్యేక ప్రార్థనలు జరిపి క్రైస్తవ భక్తులకు వాక్యోపదేశాన్ని చేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ శుభ శుక్రవారం నాడు ఇహలోక మానవాళి పాపాల నిమిత్తం సిలువ మరణం చెందిన ప్రభువైన ఏసుక్రీస్తు మూడో దినమైన ఆదివారం నాడు తిరుగ లేపబడి తండ్రి చెంతకు వెళ్లిన విధానానికి ముంగుర్తుగా జరుపబడుతున్న పునరుత్థాన పండుగను దాని యొక్క ప్రాముఖ్యతను భక్తులకు తెలియజేయడం జరిగింది. ప్రతి మానవుడు ఇహలోకంలో జీవించి ఉన్నప్పుడే ప్రభువును పోలి నడుచుకోవటానికి,మార్పు చెంది రక్షింపబడి దేవునికి సమీపస్తమైన జీవితాన్ని జీవించి, జాలి దయా కరుణ కలిగి కనిపించే మానవులకు సేవ చేస్తూ, ఇక లోకంలో మానవ స్వరూపంలో జన్మించి మానవునిగా మన పాపాల నిమిత్తం తన రక్తాన్ని చిందించి, మరణించి మృత్యుంజయుడై దేవుని సన్నిధికి చేరిన విధానాన్ని స్మరించుకుంటూ, క్రైస్తవ బిడ్డలుగా ఇతరులకు మాదిరి కరంగా జీవించాలని తెలియజేశారు. అలాగే క్రీస్తు పునరుతానుడై లేచిన విధానాన్ని ఒకరికొకరు శుభాకాంక్షలు గా తెలియజేసుకుంటూ, క్రీస్తు లేచెను హల్లెలూయ నిజముగా లేచెను హల్లెలూయ అనే నినాదాలతో సంతోషంగా ఘనంగా క్రీస్తు పునరుత్థాన దిన వేడుకలను క్రైస్తవులందరూ జరుపుకున్నారు.

## ముగిసిన అగ్నిమాపక శాఖ వారోత్సవాలు




బాపట్ల మేజర్ న్యూస్: భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా అత్యంత బాధ్యతగా నిర్వహించుకునే అగ్నిమాపక దళ శాఖ వారి వారోత్సవాలు ముగిశాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన అగ్నిమాపక సేవల శాఖ ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా విపత్తు స్పందన అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో బాపట్ల అగ్నిమాపక కేంద్ర కార్యాలయం చే(ఏప్రిల్ 14 నుండి 20 వరకు) నిర్వహించబడుతున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా అగ్ని సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి అనే నినాదంతో 7వ రోజు బాపట్ల లో జరిగిన ముగింపు సభలో బాపట్ల అగ్నిమాపక కేంద్రం అధికారి వై వెంకటేశ్వరరావు, జేమ్స్ విద్యా సంస్థల డైరెక్టర్ అదేళ్ళ విజయ్ కుమార్, అగ్నిమాపక సిబ్బంది, స్థానిక విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థి దశ నుండే అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి అన్నారు జేమ్స్ డైరెక్టర్ విజయ్. ఈ సందర్భంగా బాపట్ల అగ్నిమాపక కేంద్ర అధికారి వై వెంకటేశ్వరరావు అగ్ని ప్రమాదాల గురించి అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నివారణ పద్ధతులు గురించి సభలో పాల్గొన్న విద్యార్థులకు ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.

## సీఎం నారా చంద్రబాబు జన్మదిన వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామంలో గల బస్టాండ్ సెంటర్ లో కూటమి నాయకులు ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు టిడిపి మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, మండల నాయకులు పి.గోపినాధ్ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు ఈర్ల వెంకటయ్య, కాళంగి శ్రీనివాసులు యాదవ్, జనసేన మండల నాయకులు వెలుగు కాశీరావు, గ్రామకమిటీ అధ్యక్షులు గౌతుకట్ల సుబ్బయ్య యాదవ్, కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు ఎస్ ఏం సి చైర్మన్ వెన్నా రాజారామ్ రెడ్డి,కుందురు చిన్న కాశీరెడ్డి,షేక్ అఫ్రోజ్, కొండెబోయిన సునీల్, షేక్ బాషా,గుట్టిపుశాల నరసింహా, పెసల వెంకటేశ్వర్లు, వెన్నా వెంకటరెడ్డి,గుంటు మోషే, చీకటి శివకాశీ, గడ్డం బాలరాజు,మువ్వా సురేష్, సిద్ధం భాస్కర్,గాలి రంగారెడ్డి, షేక్ కరీముల్ల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## సీఎం బర్త్‌డే వేడుకలు



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ మండలం ఈపూరుపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజుని పురస్కరించుకొని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి. మాలకొండయ్య గారి ఆదేశానుసారం మాజీ జడ్పిటిసి సభ్యులు, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి గుద్దంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కేక్ కటింగ్ లో పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నాలుగు దశాబ్దాల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, అమరావతి సృష్టికర్త, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా విజన్ 2047 కోసం అహర్నిశలు పనిచేస్తున్న నారా చంద్రబాబు నాయుడు ఆలోచన విధానాలు ఆదర్శం అన్నారు. కార్యక్రమంలో పురుషోత్తం, ఉమామహేశ్వరరావు, జగదీష్, శ్రీనివాసరావు,సుజాత, లలిత ఏడుకొండలు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని పోతురాజు గండిలోగల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ లు కుందరపు రామారావు, కాకాని అశోక్, కరి పరమేష్, సంధి రెడ్డి శ్రీనివాస్ రావు, సంధి రెడ్డి రమేష్, వార్డు కౌన్సిలర్స్ కంపా రజిని, మాగులూరి తిరుపతమ్మ, కొనిజేటి విజయలక్ష్మి, యర్రాకుల రామాంజనేయులు, గుంజి శ్రీనివాసరావు, గార్లపాటి శ్రీనివాసరావు, చుండూరు మురళి సుధాకర్, వడ్లవల్లి పూర్ణచందర్రావు, దామ హనుమంతరావు, రంగిశెట్టి సాంబశివరావు (లహరి), బచ్చుల వాసు, గుంటూరు మాధవరావు, పూనూరి నరేంద్ర, మాగులూరి గోపాలకృష్ణ, వలి, మాబు, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈస్టర్ పండగ పునస్కరించుకుని జరుగుమల్లి బేతేలు ప్రార్థన మందిరంలో ఆదివారం తెల్లవారుజాము నుంచి ఈస్టర్ వేడుకలు కనుల పండుగ మాదిరిగా చేపట్టారు గుడ్ ఫ్రైడే రోజు సిలువపై అసువులు బాసిన ఏసుప్రభు మూడో రోజున సమాజం నుంచి భక్తులకు దర్శనమిస్తారు పురస్కరించుకొని మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈ వేడుకలు ఘనంగా చేపట్టారు మరణాన్ని జయించి తిరిగి సజీవుడైన దేవుడు ఇవ్వ యుగాలకు యేసయ్య సజీవు డైన దేవుడు ఇవ్వ యుగాలకు యేసయ్య సంజీవడై ఉంటాడని ప్రార్థన మందిరం చర్చి పాస్టర్ నంబూరు యోహాన్ తెలిపారు ఈ పండగ పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థన పాల్గొని భక్తులకు సందేశం చేపట్టారు అన్ని ప్రార్థన మందిరాల్లో సంఘ విశ్వాసులు కొత్త కొత్త దుస్తులు ధరించుకొని ప్రకటించబడిన సమయమునకు ముందుగానే ప్రార్థన దేవాలయంలో చేరి ప్రార్థనలు చేపట్టారు ఈ కార్యక్రమాల సంఘంలోని పెద్దలు సహోదర పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్ పండుగను క్రైస్తవులు భక్తి శ్రద్ధ లతో ఆచరించారు. లోక కల్యాణార్థం సిలువలో బలియాగం చేసిన గుడ్ ఫ్రైడే తరువాత మూడో రోజు మరణాన్ని జయించిన (ఈస్టర్ పండుగ) యేసు పునరుత్థాన దినోత్సవాన్ని ఆదివారం క్రైస్త వులు కొండ ప్రార్థన ఘనంగా ఆచరించారు. ఈ సందర్భంగా వెదుళ్ళ చెరువు క్రైస్తవ ప్రార్థన మందిరం ఉదయం 9 గంటలకు ఆరాధన ప్రత్యేక ప్రార్థ నలు చేశారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ ను పురస్కరించు కొని 45 రోజుల పాటు శ్రమదినాలుగా భావించి ఉపవాస ప్రార్థనల్లో నిమగ్నమైన క్రైస్తవులు ఈస్టర్ పండుగను జరుపుకోవటం ద్వారా ఉపవాస ప్రార్థనలను విరమించారు. ప్రేమ విందును జరుపుకొని భక్తిశ్రద్ధలతో ఒకరికొకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వెదుళ్ళ చెరువు గ్రామ వాసులైన అయిన దైవ సేవకులు చాగలమారి ప్రసంగి పాస్టర్ తగరం రూబెన్ వీరు దైవ సందేశాన్ని అద్భుతంగా ప్రసంగించారు . యేసు సిలువా శ్రమను, పునరుత్థానమును జ్ఞాపకం చేసికొను టకు దేవుడు మనకిచ్చిన ఈ సమయమును ఆయన మహిమార్థమై ధ్యానించుటను బట్టి ఆ దేవాది దేవునికి స్తుతులు చెల్లించాలన్నారు. అధికా సంఖ్యలో భక్తులు కొండపై చేరటంతో ఆవరణ లో ప్రత్యేక షామియానా ఏర్పాటు చేసి ఈస్టర్ పండుగ ప్రార్థనల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు. అదేవిధంగా దాదాపు 100 సంవత్సరాలు వయస్సు పైబడిన జె దేవయ్య గారిని శాలువాతో ఘనంగా సత్కరించుకోవడం జరిగినది అనంతరం అవుట్ ఆఫ్ థాంక్స్ తగరం ఎస్తై జె పి రాజు తగరం థామస్ అందరికీ ఇంతటి కార్యక్రమానికి సహకరించిన ఇతర రాష్ట్రాల్లో ఉన్న వెదుళ్ళ చెరువు గ్రామ బంధుమిత్రులందరికీ ఆ దేవుని నామమున వందనాలు తెలియజేసుకున్నారు



## డీ లిమిటేషన్‌పై అభ్యంతరాలు తెలిపిన బీసీ సంఘం



బాపట్ల, మేజర్‌న్యూస్: బిపి మండల్ సేన గుంటూరు ఆధ్వర్యంలో డాక్టర్ ఆలా వెంకటేశ్వరరావు నేతృత్వంలో డీ లిమిటేషన్ పై ప్రముఖ ఉద్యమకారులు యోగేంద్ర యాదవ్ ప్రసంగం ఈనెల 20వ తేదీ ఆదివారం గుంటూరులోని బిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో బాపట్ల బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. యోగేంద్ర యాదవ్ ప్రసంగిస్తూ 1971 నుండి అమల్లో ఉన్న 543 లోక్ సభ స్థానాలను భారతదేశంలో శాశ్వతంగా ఏమాత్రం మార్చకుండా యధావిధిగా కొనసాగించాలని కోరారు. అసెంబ్లీ స్థానాలు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు మార్చుకోవచ్చని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం, ఒకే ఎన్నికలు, ఒకే భాష, ఒకే మతము, ఒకే పన్ను లాంటి భావాలతో కేంద్రీకృత ధోరణిని ప్రవేశపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా బాపట్ల బీసీ సంఘం నాయకుడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మేధా శ్రీనివాసరావు యాదవ్ డీలిమిటేషన్ పై అభ్యంతరాలు తెలుపుతూ దేశంలో ప్రాంతీయ పార్టీల అధినేతలు అనేక రాష్ట్రాలలో అవినీతిపరులుగా ఉండటం వలన కేంద్ర ప్రభుత్వం సిబిఐ, ఈడి, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్,ఐటి విభాగాలను ఆయుధాలుగా ఉపయోగించుకుని ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ లోని తెలుగుదేశం, జనసేన, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలు బిజెపికి అవసరమైనప్పుడు తోడ్పాటును అందిస్తున్నాయని తెలియజేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, బాపట్ల బీసీ సంఘం నాయకుడు ప్రముఖ న్యాయవాది లంబు సాంబయ్య, నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజమోహన్, గుంటూరు ప్రముఖ హై కోర్టు న్యాయవాది వై.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర సర్వోన్నత అభివృద్ధి సాధ్యమవు తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు అన్నారు.కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన గ్రామ పార్టీల అధ్యక్షులు మునిపల్లె చిన్న,గరిగంటి శ్రీనివాసరావు, మర్రి భవన్నారాయణ, మాడా నాగఅంజనేయులు, జిల్లపేగు తిరుపతయ్య, కందేటి ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: స్వర్ణాంధ్ర ప్రదేశ్ అభివృద్ధి ప్రధాత, కలియుగ సాంకేతిక విజనరీ నాయ కులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సారధ్యం మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, మండల టిడిపి నాయకులు అమడసాని బాలకేశవరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కోవిలంపాడు గ్రామపంచాయతీ పరిధి మిట్టపాలెం గ్రామంలో పంచాయతీ టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద అభిమానులు నాయకులు మహిళలు పెద్దఎత్తున పాల్గొని ఆనందంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకల కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు.అనంతరం పలువురు మాట్లాడు తూ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రప్రజల అభిమానాన్ని పొందిన మహానేత చంద్రబాబునాయుడు అని దేశానికి ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రపంచ స్థాయిలో తెలుగురాష్ట్రాలకు ప్రత్యేకస్థానం సంపాదించిన చంద్రబాబునాయుడు ప్రజల దీవెనలతో మరింత సుపరిపాలన అందించాలని కోరుకుంటూ చంద్రబాబునాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలువుతున్నట్లు అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు యువకులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలు ఏపిఎస్‌ఆర్టీసీ ఎండి చంద్రశేఖర్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని అగ్నిమాపక ఆఫీసులో నేడు అగ్నిమాపక వారోత్సవాలు అగ్నిమాపక అధికారి తోట హరిబాబు ఆధ్వర్యంలో చివరి రోజు వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ డిఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు మరియు అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మనపల్లెలో చంద్రబాబు పుట్టినరోజు



హనుమంతునిపాడు మేజర్‌న్యూస్: గౌరవ ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదినం సందర్భంగామండల పరిదిలో ని ఉమ్మణపల్లి పంచాయతలో పుట్టినరోజు పండుగ నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యలనాటి చిన్న కోటయ్య మరియు యలనాటి బలరాం టీడీపీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు పరిష్కార వేదిక



బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రం కలక్టరేట్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని దూర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రజల వద్దకే పరిష్కార వేదిక చేరువుగా కొత్త ప్రయత్నానికి నాంది పలికామని ఈ సోమవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి.

# మాదిగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ

దర్శి మేజర్‌న్యూస్: 30 సంవత్సరముల సుదీర్ఘ పోరాటం ద్వారా సాధించుకున్న ఏబిసిడి వర్గీకరణ అమలు ను మాదిగ జాతి తో పాటు 58 ఉపకులాలు జాతి ప్రజలు వినియోగించుకోవాలని పలువురు వక్తలు కోరారు. ముందుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణములో గల అంబేద్కర్ విగ్రహం నుండి దర్శి నియోజకవర్గంలోని మాదిగ జాతి ఉద్యోగులు. ఎమ్మార్పీఎస్ నాయకులు. కార్యకర్తలు వివిధ ప్రజా సంఘాలకు చెందిన నాయకులు డప్పు వాయిద్యాలతో ర్యాలీగా బయలుదేరి గడియార స్తంభం వద్ద పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ



మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు నేరెళ్ల జాన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జాతీయ మాదిగ ఉద్యోగ సంఘం ఉపాధ్యక్షులు బొంత ఏసుదాసు . దర్శి మండల పరిషత్ అధ్యక్షురాలు గొల్లపాటి సుధారాణి అచ్చయ్య. ప్రకాశం జిల్లా మాదిగ ఉద్యోగ సంఘం నాయకులు తాళ్లూరి ఆల్ఫ్రెడ్. తాళ్లూరి శేషు. నూనె పాల్ గాంధీ. రిటైర్డ్ ఎస్పై దారి వేముల ఎలీషా. కేసనపల్లి కోటేశ్వరరావు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుంటు పోలయ మాదిగ. నవ్యాంధ్ర మాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ. మాదిగ విద్యార్థి సంఘ నాయకులు రాచపూడి కరుణానిధి. కంభం పాటి జోసెఫ్ మాదిగ. ఎమ్మార్పీఎస్ నాయకులు రాజపూడి మోషే. గూడూరి నాగమల్లేశ్వరరావు. పలువురు డప్పు కళాకారులు ఎమ్మార్పీఎస్. ఎం ఈ ఎఫ్. పలు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణతో మాట నిలుపుకున్న సీఎం: ఎస్సీ నేతలు



అద్దంకి, మేజర్‌న్యూస్: వర్గీకరణ చేయడం ద్వారా ఎస్సీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని ఎస్సీ నేత ఎం.జే. స్టాలిన్ అన్నారు. పట్టణంలోని కట్టకిందపాలెం వద్ద ఆదివారం రాత్రి చంద్రబాబునాయుడు పుట్టిన రోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కోసి అందరికీ పంచారు. కార్యక్రమంలో తెదేపా నేతలు పూనూరి నరేంద్ర, కాకాని అశోక్, దేవసహాయం, వడ్డవల్లి పూర్ణచంద్రరావు, మున్నంగి పౌలు, ఫ్రాంక్లిన్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 19వ వార్డులో జబ్బార్ నేత్రత్వంలో ముఖ్యమంత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు . కార్యక్ర మంలో పట్టణంలోని పలువురు నేతలు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



## ఘనముగా ఈస్టర్ ఆరాధన

దర్శి, మేజర్‌న్యూస్: పట్టణంలోని చౌటపాలెం రోడ్ లో గల సీయోను ప్రార్థన మందిరములో పాస్టర్ గొంగటి జాన్ అధ్యక్షతన ఈస్టర్ ఆరాధన కార్యక్రమాన్ని ఘనముగా నిర్వహించారు..ఈ కూడికలో సీయోను మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు అద్దంకి దేవదానం వాక్యం అందిస్తూ..ప్రతి ఒక్కరూ క్రీస్తు వలే ప్రేమ, శాంతి, సమాధానం కలిగి ఉండాలని బోధించారు.యేసుక్రీస్తు మరణించి తిరిగి మరలా పునరుత్తానుడై లేచాడని. అయన మరలా తిరిగి వచ్చినప్పుడు మనలను కూడా అలాగే లేపుతాడని చక్కని బైబిల్ బోధలను బోదించారు.ఈ కార్యక్రమం లో సంఘ సభ్యులు, పెద్దలు, యవ్వనస్తులు పాల్గొన్నారు అనంతరం అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

## ఘనంగా చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మరియు జాతీయ టీడీపీ అధ్యక్షులు గౌ. శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదినం సందర్బంగా ఒంగోలులో మంగమూరు రోడ్డులో మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే గారి కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు గౌ. శ్రీ. బి.ఎన్. విజయ్ కుమార్ గారు కేక్ కటింగ్ చేసి బాబు గారి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు గారు,మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు గారు, గొట్టిపాటి రాఘవరావు గారు,గొల్లపూడి సుబ్బారావు గారు,గుమ్మడి సాయిబాబా గారు, రంపతోటి అంకారావు గారు, అరికట్ల సుమతి గారు, గట్టినేని అయ్యన్న గారు, పోతినేని శ్రీనివాస రావు గారు, ఉప్పుగుండూరి నాగేశ్వరావు గారు, నల్లూరి గోపి గారు, అబ్బూరి శ్రీనివాసరావు గారు, రావులపల్లి సురేష్ గారు,రామకృష్ణ రెడ్డి గారు, ఆళ్ళ అవినాష్ గారు, దోడ్డా వెంకట్రావు గారు,ధనుష్ గారు, సాయి చరణ్ గారు, యోగి గారు, శ్రీను గారు,మరియు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూములు ఇవ్వమని అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడుగ్రామం అంబేద్కర్ బొమ్మ వద్ద మా భూములు ఇచ్చే ప్రసక్తే లేద ని గ్రామస్తులు ఆదివారం ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి సీఐటీయూ నెల్లూరు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు జీవీబి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న భూసేకరణ పట్ల కరేడు గ్రామంలోని ఎస్సీ,ఎస్టీ లకు ఉన్న భయాందోళనలను అధికారులు తొలగించా లని కోరారు.ఇండోసోల్,సోలార్ పరిశ్రమల పేరుతో భూ సేకరణ ఆపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు సిఐటియు నాయకు లు గంజి శ్రీనివాసులు,రామకోటయ్య,గిరి,విజయ్,వ్యవ సాయ కార్మిక సంఘం మండల నాయకులు ఏలూరు నాగార్జున,కత్తి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన వేగేశన



బాపట్ల, మేజర్‌న్యూస్: ఈస్టర్ పర్వదిన సందర్భంగా బాపట్ల పట్టణం విద్యానగర్ లోని సాల్వేషన్ ఆర్మీ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మను సాల్వేషన్ ఆర్మీ సంఘ పెద్దలు ఘనంగా సాల్వాతో సత్కరించారు.

## 23న మారెళ్లలో దేవతామూర్తులు విగ్రహ ప్రతిష్ఠ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండ లంలోని మారెళ్ల లో ఈ నెల 23న దేవత మూర్తులు విగ్రహ ప్రతిష్ట జరగనుంది. శ్రీ పోలేరమ్మ, శ్రీ గంగమ్మ తల్లి, పోతు రాజు స్వామి వార్ల శిఖర కళశా ప్రతిష్ట జరగ నుంది. అందులో భాగంగా సోమవారం నుండి పూజ కార్యక్రమం లు హెూమం లను, ప్రతిష్ట కార్యక్రమం లను కారంచేటి వెంకట పిచ్చయ్య శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆ గ్రామానికి చెందిన కుంచాల నాగరాజు సుమారు 17 లక్షల రూపాయలు వ్యయం తో మండపం ను నిర్మిం చారు. మూడు రోజులు పాటు యజ్ఞం, హెూమంలు జరుగుతాయాని నిర్వాహకులు తెలిపారు.

## క్రైస్తవ సమాజానికి గొట్టిపాటి లక్ష్మి శుభాకాంక్షలు



దర్శి , మేజర్‌న్యూస్: కల్వరి గిరిపై సిలువ మరణాన్ని పొంది, మూడవ రోజున మరణాన్ని జయించి తిరిగి లేచిన పునరుద్దానుడు, ప్రేమామయుడు, లోకానికి శాంతి దూతగా వచ్చిన యేసు క్రీస్తు బోధనలు అనుసరణీయంఅని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. తన శరీరంలోకి మేకులు దించిన సమయంలో వారి పట్ల కూడా ప్రేమ, కరుణ, శాంతినే చూపించిన దయామయుడు యేసుక్రీస్తుఅని, ఈస్టర్ ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో రాష్ట్ర, దేశ, విదేశాల్లో ఈస్టర్ పండగ జరుపుకుంటున్న క్రైస్తవ సమాజానికి ఈస్టర్ శుభాకాంక్షలును డాక్టర్ లక్ష్మి తెలిపారు ఆయన చూపిన మార్గం అనుసరిస్తూ, క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన బోధనలు పాటిస్తూ సర్వమానవ సమానత్వాన్ని, శాంతిని నెలకొల్పేందుకు కృషి చేద్దాం. ఆ ప్రేమామయుని, కరుణామయుని దీవెనలు ప్రజలందరికీ ఉండాలనిగొట్టిపాటి లక్ష్మీ కోరారు.

## పండగలా చంద్రబాబు జన్మదిన వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: నవ్యాంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు సందర్భంగా ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో తెలుగు యువత పట్టణ అధ్యక్షులు పందిటి హరీష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకల కేక్ కట్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కంబాలదిన్నె టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మన్నం రమణయ్య ఆధ్వర్యంలో గ్రామంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి అందరికీ తినిపించారు. నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పందిటి హరీష్, మన్నం రమణయ్య,యిర్రి కోటిరెడ్డి, కొండిశెట్టి రమణయ్య, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ, షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్, గుత్తి మహేష్, కావేరి రసూల్, గోళ్ళ భాస్కర్, ఏలూరి నరసింహారావు, గోళ్ళ కొండయ్య, వాయునేని రాఘవ, బత్తుల సత్యనారాయణ,మోబినా మౌలాలి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు




హనుమంతుని పాడు మేజర్‌న్యూస్: కనిగిరిలో జరిగిన మన ప్రియతమ నాయకుడు మన ముఖ్య మంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి 75వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు హనుమంతుని పాడు మండల పార్టీ అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బలసాని కోటయ్య హనుమంతునిపాడు ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాత పూడి బుజ్జి మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాసపోగు యర్రయ్య మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు



పొదిలి, మేజర్‌న్యూస్: వ్యవసాయ మార్కెట్ కమి టీ చైర్మన్ గా నియమి తులైన మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్‌ను ఆది వారం స్థానిక విశ్వనాధపురం లోని ఇమాంస క్లినిక్ లో మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, టిడిపి నాయకులు చెన్నారెడ్డి, వెంకటేశ్వర్లు, కొల్లా నరేంద్ర, రావిపాటి ఆంజనేయులు, పోక శ్రీను, కాటూరి ఆంజనేయులు తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూలమాలవేసి, శాలువాలు కత్తి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏ ఎంసీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు.

సూర్య www.suryaa.com



# ప్రజల ఉన్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి

## ఎమ్మెల్యే ఇంటూరి ఆధ్వర్యంలో ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు






కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమ ధ్యేయంగా తెలుగు ప్రజల ఉన్నతి లక్ష్యంగా అహర్నిశలు అలుపెరగని కృషి చేస్తున్న ప్రియతమా నేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు పేర్కొన్నారు.నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా కందుకూరు పట్టణంలోని అంకమ్మ తల్లి అమ్మవారి గుడి వద్ద పార్టీ నాయకులు, కార్య కర్తలతో కలిసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు 108 కొబ్బరికాయలు కొట్టి చంద్రబాబు నాయుడు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మన సారా కోరుకున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన భారీ కేకును నాయకులు, కార్యకర్తలు సమక్షంలో కట్ చేసి బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. పట్టణంలోని అన్నా క్యాంటీన్లో ఎమ్మెల్యే స్వయంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రజలకు స్వయంగా వడ్డించి, పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి అన్న క్యాంటీన్ వద్ద భోజనం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది అంటే అది ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పాలనలోనే జరిగిందని, గత వైసిపి పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధికి కాకుండా అరాచకానికి మొదటిస్థానంలో ఉంచారని ఎమ్మెల్యే విమర్శించారు. ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు వస్తేనే ఐదు కోట్ల మంది ప్రజలు బాగుపడాలనే ఉద్దేశంతో గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు గారిని పట్టం కట్టారని తెలిపారు. పట్టణంలోని ఏరియా హాస్పిటల్, స్వర్ణ స్వయంకృషి వికలాంగుల పాఠశాలలో రోగులకు మరియు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారి పాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహాం లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద బలహీనవర్గ పేద మహిళ ముస్లిం ప్రయోజనాల కోసమే వక్ఫ్ సవరణ బిల్లు



పొదిలి, మేజర్ న్యూస్: పేద బడుగు బలహీన వర్గ వేద ముస్లిం ప్రయోజనాల కోసమే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు తీసుకొని వచ్చిందని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి ఆదివారం స్థానిక బెల్లం కొండ నగర్ లోని బిజెపి కార్యాలయంలో వక్ఫ్ సవరణ చట్టం పై సమాసం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుతం కొనసాగు తున్న వక్స్ బోర్డు చట్టంలో ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు.ఆధిపత్యం కలిగిన కొన్ని సంఘాలు ఇష్టం వచ్చినట్లు వక్స్ ఆస్తులను అన్యాక్రాంతం చేయడం, అక్రమ కబ్జాలు చేయడం వల్ల బలహీనులైన పేద ముస్లిం సోదరులకు, పేద ముస్లిం మహిళలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కొన్ని ముస్లిం సంఘాలు ఆదాయాన్ని గండి కొట్టి తమ సొంతానికి వాడుకుంటూ డబ్బులు పోగేసుకుంటూ దుర్వినియోగం చేస్తున్నాయని చెప్పారు. పారదర్శకత మరియు జవాబు జవాబు దారీతనం మెరుగుపరుస్తూ క్రొత్త నిబంధనలతో నూతనంగా 2025 వక్స్ సవరణ చట్టాన్ని ప్రధాని నరేంద్ర మోడీ తీసుకువచ్చారన్నారు. అందుకు మైనార్టీ సోదరులందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. అధికార ప్రతినిధి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ వక్ఫ్ భారత రాజ్యాంగం ద్వారా ఏర్పడిన సంస్థ కాదని, 1954 పార్లమెంట్ చట్టం ద్వారా లివక్ఫు బోర్డులి ఏర్పడిందన్నారు. ఇది ధార్మిక సంస్థ కాదని కేవలం పరిపాలన సంస్థ మాత్రమే అన్నారు. ఈ వక్ఫు బోర్డు ఏర్పడినప్పటి నుంచి 1959,1962,1967,1995, 2013లో చట్ట సవరణలు జరిగాయన్నారు. జవాబుదా రితనం, పారదర్శకతతో పేద ముస్లిం వర్గాలకు న్యాయం చేయడానికి 2025 వక్స్ చట్ట సవరణ చేస్తే తప్పు ఏమిటని ఆమె ప్రశ్నించారు. ముస్లిం పవిత్ర గ్రంథం ఖురాన్‌లో ఎక్కడా వక్స్ బోర్డు ప్రస్తావనే లేదని గుర్తుచేశారు.టర్కీ, సిరియా, ఇరాక్,లెబనాన్, ఈజిప్ట్, సుడాన్, జోర్డాన్ ఇలాంటి ముస్లిం దేశాలలో వక్స్ బోర్డులు లేవన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ వంటి ముస్లిం దేశాలలో వక్స్ బోర్డులు ఉన్నప్పటికీ,భారతదేశంలో హిందూ దేవాలయాల ఆస్తులు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నట్లే వక్ఫుబోర్డు ఆస్తులు ప్రభుత్వ ఆధీనంలో ఉంటాయన్నారు. కొందరు ముస్లింలు తమ ఆస్తులను పేద మహిళలను, వితంతు మహిళలను ఆదుకునే విధంగా తమ ఆస్తులను అల్లాకు రాసి ఇచ్చేదే వక్స్ పెట్టమన్నారు. ఒకసారి అల్లాకు రాశాక అది మళ్లీ మార్చడానికి వీలు ఉండదని పేర్కొన్నారు.వక్స్ అనుభవించే హక్కు, అమ్మే హక్కు, అన్యాక్రాంతం చేసే హక్కు ముతావలీ లేదని తెలియజేశారు. ఈ వక్ఫు బోర్డులో బీసీ జాబితాలో ఉన్న ముస్లింలకు, పేద ముస్లిం మహిళలకు,ముస్లిం వితంతు మహిళలకు వక్ఫు బోర్డు కౌన్సిల్ లో ప్రాతినిధ్యం లేకపోవడమే కాకుండా తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కన్వీనర్ నిడమానూరి కళ్యాణ చక్రవర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి గునుపూడి భాస్కర్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ నరాల శ్రీనివాసరెడ్డి ,జిల్లా బిజెపి మైనార్టీ విభాగం కన్వీనర్ సయ్యద్ మహమ్మద్ భాష,మండల ముస్లిం మైనార్టీ కన్వీనర్ షేక్ భాష, మండల జనసేన పార్టీ నాయకురాలు, పొదిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ న్యాయవాది ఇనగంటి శైలజ, మండల ముస్లిం మైనార్టీ కార్యదర్శి షేక్ రఫీ, మండల బిజెపి అధ్య క్షులు దోర్నాల రమణారెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్, రామయ్య పాల్గొన్నారు.



## ఘనంగా పోలేరమ్మ తల్లి, పోతురాజు స్వామి పున ప్రతిష్ట మహోత్సవ వేడుకలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కామేపల్లి వారి పాలెం గ్రామంలో ఆదివారం ఘనంగా పోలేరమ్మ తల్లి, పోతురాజు స్వామి వార్ల పునః ప్రతిష్ట మహోత్సవ వేడుకలు జరిగినవి. ఈనెల 18వ తేదీన ప్రారంభమైన ఈ వేడుకలు 20వ తేదీతో ముగిసినవి. వేద పండితులు ఎస్ శివయ్య శాస్త్రి ఆధ్వర్యంలో ఈ పునః ప్రతిష్ట మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగినవి. పోలేరమ్మ తల్లి దేవాలయం కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాట%శీ% వేడుకలు జరిగినవి. అన్నదాన వేడుకలు నిర్వహించారు. వాస్తు సిద్ధాంతి ఏ.నాగేశ్వరావు ఆచారిని ఈ సందర్భంగా సత్కరించారు. ఆలయాన్ని పునః నిర్మించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకల్లో భాగంగా నూతన ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ వేడుకల కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఆడకా స్వాములు, సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, సంతనూతలపాడు నియోజకవర్గ టిడిపి మహిళా విభాగం ప్రతినిధి ఆరికట్ల సుమతి తదితరులు పాల్గొన్నారు. కామేపల్లి వారి పాలెం గ్రామంలో పోలేరమ్మ తల్లి పోతురాజు స్వామి వార్ల పునః ప్రతిష్ట మహోత్సవం వేడుకలు ఒక పండగ వాతావరణం లో జరిగినవి. పలు కేంద్రాల నుండి భక్తులు విశేషంగా ఈ వేడుకలకు తరలి వచ్చారు.

## శ్రీ సీతారామస్వామి కళ్యాణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు మేజర్ న్యూస్ మం డలం కరేడు పంచాయితీ ధర్మారెడ్డి సంఘంలో శ్రీ సీతా రాముల స్వామి వారి దేవస్థానం నందు జరిగిన శ్రీసీతా రాముల కళ్యాణ కార్యక్రమంలో ఆదివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఎమ్మెల్యే భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యేని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన సందర్భం గా పార్టీ నాయకులు,కార్యకర్తలు మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి చంద్రబాబునాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీసీతారాముల స్వామి ఆశీస్సు లతో చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా నని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మానసికస్థితి సరిలేక ఉరేసుకుని వ్యక్తి మృతి

కనిగిరి, మేజర్‌న్యూస్ :మానసిక స్థితి బాగలేక వ్యక్తి ఉరేసుకొని మృతి చెందిన సంఘటన కనిగిరి పట్టణంలో ఆదివారం జరిగింది .ఎస్సై టి శ్రీరామ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .కనిగిరి పట్టణం బోయపాలెం కు చెందిన మండ్ల రామకృష్ణ (30) మద్యానికి బానిసై మానసిక స్థితి బాగలేక ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకున్నాడు .మృతుని తల్లి చర్చికి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంట్లో ఉరేసుకుని వేలాడుతున్నాడు .వెంటనే స్థానికుల సహాయంతో రామకృష్ణను స్థానిక హర్షిత ప్రయివేటు వైద్యశాలకు తీసుకెళ్లగా అక్కడ వైద్యులు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లాలని సూచించారు.ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు ప్రభు త్వ వైద్యశాల వైద్యులు నిర్ధారించారు.మృతుడు గతంలో రెండు మూడు సార్లు మద్యం మత్తులో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు .మృతుడి తండ్రి కన్నయ్య పిర్యాదు మేరకు ఎస్సై శ్రీరామ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు .

## వికాస్ కోచింగ్ సెంటర్‌లో విద్యార్థులకు బుక్స్, స్వీట్లు పంపిణీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదినం సందర్భంగా ప్రకాశం జిల్లా 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులోని శ్రీ వికాస్ కోచింగ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్య శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మండవ మురళీకృష్ణ పాల్గొన్నారు. కేక్ కట్ చేసి 70 మంది విద్యార్థులకు బుక్స్, పెన్స్, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 1998 ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షులు పి. వీరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మండవ సుబ్బారావు, కందిమల్ల నరసింహారావు, కే.శివప్రసాద్, వికాస్ కరస్పాండెంట్ కె. మోహన్‌రావు, బి. శ్రీనివాసరావు, జి. చంద్రశేఖర్ రెడ్డి, టి. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాతమాగులూరు వద్ద వ్యక్తి మృతి



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని పాత మాగులూరు గ్రామం వద్ద 19వ తేదీన జరిగిన యాక్సిడెంట్ లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై మేదర మెట్ల పట్టాభి రామయ్య తెలిపారు మృతుని వయస్సు సుమారు 60 సంవత్సరాలు ఉంటుందని మృతునికి సంబంధించిన వివరాలు తెలిసినవారు సంతమాగులూరు పోలీసులను సంప్రదించాలని ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు